ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించాలి: కలెక్టర్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : జిల్లాలో అమలవుతున్న ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పనులను నిర్దేశించిన లక్ష్యం మేరకు గడువు లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు జిల్లా అధికారులను ఆదేశించారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుంచి రెవెన్యూ, రీసర్వే, ఎంపీఎఫ్సి గోడౌన్లకు భూ కేటాయింపు, వ్యవసాయం, పశుసంవర్ధక, డెయిరీ డెవలప్మెంట్, హౌసింగ్, ఇంటి పట్టాలు, ఇళ్ల నిర్మాణం, పీఆర్ ఆర్డీ ప్రాధాన్యత భవనాలు, ఉపాధి హామీ - వేజ్ జనరేషన్, జల్ జీవన్ మిషన్ తదితర అంశాలపై.. అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సంబంధిత అంశాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమానికి కడప కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి జిల్లా కలెక్టర్ తోపాటు..జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, -2లో



విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శుక్రవారం 15, డిసెంబర్ 2023 | 8 పేజీలు

రైతాంగాన్ని ఆదుకోకపోతే..

ఆందోళన ఉధృతం

- కలెక్టరేట్ వద్ద ఆందోళనలో అఖిలపక్ష పార్టీలు, ప్రజాసంఘాలు
- కరువుపై స్పందించకపోతే ఎమ్మెల్యేలు, ఎంపీ ఇండ్లను ముట్టడిస్తాం

విశాలాంధ్ర-కడప రూరల్ : రాష్ట్రవ్యాప్తంగా ఒకవైపు కరువు, మరోవైపు మిచౌంగ్ తుఫాను వల్ల ప్రజలు పెద్ద ఎత్తున నష్టపోయి కష్టాల్లో ఉంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చీమకుట్టినట్లు కూడా లేదని కరువు,తుఫాన్ సహాయక చర్యలు చేపట్టకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని, కడప జిల్లాను కరువు జాబితాలో చేర్చకపోతే ప్రజా ప్రతినిధుల ఇండ్లను ముట్టడిస్తామని గురువారం స్థానిక కలెక్టరేట్ వద్ద జరిగిన ఆందోళనలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు సుంకర శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఎస్ఏ సత్తార్, సిపిఎం నగర కార్యదర్శి రామ్మోహన్ రెడ్డి, తెలుగు రైతు సంఘం జిల్లా నాయకులు మల్లికార్జున, అవ్వారు మల్లికార్జున, ప్రతాపరెడ్డి, కృష్ణ హెచ్చరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఈశాన్య, నైరుతి ఋతుపవనాలు దరి చేరక తగినంత వర్షపాతం నమోదు కాలేదు అన్నారు. వర్షాలు వస్తాయన్న నమ్మకంతో రైతులు దుక్కి దున్ని, ఎరువులు, విత్తనాలు విత్తితే మొలకెత్తకుం డానే బుగ్గిపాలయ్యాయి అన్నారు. అరాకొరగా వేసిన పంటలు కూడా తెగుళ్లు, వర్షాభావంతో పూర్తిగా ఎండిపోయాయన్నారు. మరో మారు కడప జిల్లా కరువు వాతన పడ్డప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 103 కరువు మండలాల జాబితాలో ముఖ్యమంత్రి సొంత జిల్లా కడపలో ఒక్క మండలం కూడా కరువు జాబితాలో చేర్చకపోవడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనం అన్నారు. కరువు తుఫాను జాతీయ విపత్తుగా ప్రకటించి కేంద్ర పరిశీలక బృందాలను పంపించి కేంద్ర ప్రభుత్వం సహాయ చర్యలు చేపట్టాలన్నారు. కరువు మాన్యువల్ ను కూడా సమూలంగా మార్చాలన్నారు. జిల్లాలో ఇంతటి విపత్తు సంభవించిన జిల్లాలో ఎంపీ ఎమ్మెల్యేలు స్పందించకపోవడం బాధాకరమన్నారు. ముఖ్యమంత్రి సొంత జిల్లాలో కరువు విలయతాండవం చేస్తున్న కరువు జాబితాలో ఒక్క మండలం చేర్చకపోతే ఒక్క ప్రజాప్రతినిధి కూడా మాట్లాడకపోవడం ప్రజల పట్ల వీరుకున్న చిత్తశుద్ధి బయటపడుతుందన్నారు. జిల్లా పరిషత్ సమావేశంలో ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి కరువుపై -2లో

విద్యుత్ పొదుపుగా వాడాలి

జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ప్రతి ఒక్కరూ విద్యుత్ ను పొదుపుగా వాడి ఇంధనం ఆదా చేయాలని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ పేర్కొన్నారు. ఈనెల14 నుండి డిసెంబర్ 20వ తేదీ వరకు జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల సందర్భంగా గురువారం స్థానిక ఏపీ ఎస్పీడీసీఎల్ డివిజన్ కార్యాలయం నుండి బంగ్లా వరకు నిర్వహించిన ర్యాలీని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.,.. ప్రస్తుత వర్షాభావ పరిస్థితులలో విద్యుత్ ఎంతో విలువైనదని ప్రతి ఒక్కరూ విద్యుత్ ఆదా చేసి భావితరాలకు భరోసానివ్వాలన్నారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో అన్ని జిల్లాలలో ఈనెల 14వ తేదీ నుండి డిసెంబర్ 20 వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ వారం రోజులపాటు రైతులకు ప్రజలకు విద్యుత్ ఆదాకు సంబంధించిన వివిధ కార్యక్రమాలు నిర్వహించి వారిని చైతన్య పరచడం జరుగుతుం దన్నారు. ప్రతి ఒక్కరూ ఇళ్లలో ఎల్ఈడి బల్బులు వాడి విద్యుత్ ఆదా చేయాలన్నారు. అనవసరంగా పగటిపూట లైట్లను -2లో

తిరుమల పాదయాత్రకు నీరాజనం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగర డిప్యూటీ మేయర్ బండి నిత్యానంద రెడ్డి తలపెట్టిన గోవిందస్వామి మాల తిరుమల పాదయాత్రలో అడుగడుగునా నాయకులు ప్రజలు సంఘీభావం తెలిపారు.ఈ పాదయాత్ర నగరంలోని మహవీర్ సర్కిల్ సుబ్రహ్మణ్యస్వామి ఆలయం నుండి ప్రారంభించారు. నిత్యానంద రెడ్డి మాట్లాడుతూ ఆ ఏడుకొండల వెంకటేశ్వర స్వామి ఆశీర్వాదాలు రాష్ట్ర ప్రజలందరికీ ఉండాలని ఉండాలని అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలందరికీ మరింత మంచి పరిపాలన అందిం చాలని పరిపాలించడా నికి శక్తిని ప్రసాదించాలని ఆయన కోరారు ఈ పాదయాత్ర కడప నుండి ప్రారంభమై తిరుమల కు ఐదు రోజులకు చేరుకుం టుందని తెలిపారు కడప నుండి వందలాది మంది భక్తులు ఈ పాదయాత్రలో పాల్గొం టున్నారని తెలిపారు అదే కాకుండా రాజంపేట నుండి మా నాయకులు అమర్నాథరెడ్డి ఆధ్వర్యంలో వేలాదిమంది తో పాల్గొని తిరుమల చేరుకుంటామని తెలిపారు అనంతరం ఆకే పార్టీ అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ దాదాపు 500 సంవత్స రాల క్రితం అన్నమయ్య జన్మించినట్లు పురాణాలు చెబుతు న్నాయని ఆయన వెంకటేశ్వర స్వామి భక్తుడై పదివేల సంకీర్తనలు స్వామివారికి పాడి స్వామిని ఇప్పించారూ తెలిపారు దాదాపు 21 సంవత్స రాలుగా ఈ పాదయాత్ర అన్నమయ్య కాలి నడకన ద్వారా చేస్తున్నామని తెలిపారు భవిష్య త్తులో ఈ రోడ్డును అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్ర మానికి కమలాపురం ఎమ్మెల్యే రవి రెడ్డి ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, నగర మేయర్ సురేష్ బాబు ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ మల్లికార్జున రెడ్డి సోషల్ వెల్ఫేర్ బోర్డ్ చైర్మన్ పులి సునీల్ కుమార్, గుమ్మ రాజేంద్రనాథ్ రెడ్డి, భాస్కర్ రెడ్డి శాంతమ్మ కార్పొరేటర్లు రామలక్ష్మణ రెడ్డి కిరణ్ గౌస్ బాషా చాక్లెట్ షంషీర్ సుభాన్ భాష, ఇసుకపల్లె చైతన్య నాయకులు సంఘీభావం తెలిపారు.

కొన్నాళ్లు ఓపిక పట్టండి.. వచ్చేది టిడిపి ప్రభుత్వమే

అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరిస్తాం : బీటెక్ రవి హామీ

-8లో

ప్రొద్దుటూరు ఎస్ఐ హైమావతిపై దాడి తగదు

చంద్రబాబు పాలన రాష్ట్రానికి అవసరం

-3లో

తెలుగుదేశం పార్టీ కడప నియోజకవర్గ ఇన్‌చార్జి మాధవ రెడ్డి

మదనపల్లిలో ఏసీబీ దాడులు

రెడ్‌హ్యాండెడ్‌గా పట్టున్న డీఎస్పీ జెస్సి ప్రశాంతి

విశాలాంధ్ర -మదనపల్లి: అన్నమయ్య జిల్లా మదనపల్లిలో ఏసీబీ దాడులు కలకలం రేపాయి. నేతన్న నేస్తం కు లబ్దిదారుని చెంత లంచం తీసుకుంటూండగా ఏసీబీ డివిస్సీ జెస్సి ప్రశాంతికి వెల్ఫేర్ అసిస్టెంట్ కుమార్ రెడ్ హ్యాండెడ్‌గా చిక్కి కటకటాల పాలయ్యా డు. ఎసిబి డీఎస్పీ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మదనపల్లె మండలం కోళ్ల బైలు పంచాయతి, సచివాలయం -2లో వెల్ఫేర్ అసి స్టెంట్ గా పని చేస్తున్న కుమార్ నేతన్న నేస్తం పథకానికి లబ్దిదారుని చెంత 5000 రూపాయలు లంచంగా డబ్బు డిమాండ్ చేశారు. దీంతో బాధితుడు అన్నమయ్య జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్ రెడ్డిని ఆశ్రాయిం చాడు. వెంటనే రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు. డి.ఎస్.పి జెస్సి ప్రశాంతి నేతృత్వంలో ముగ్గురు సీఐలు గురువారం మదనపల్లి మండలంలోని కోళ్ల బైలు వన్ మరియు టు సచివాలయాలకు చేరుకుని బాధితుని సాయంతో నేతన్న నేస్తం పథకానికి డబ్బులు డిమాండ్ చేస్తున్న వెల్ఫేర్ అసిస్టెంట్ కుమార్ పై ఏసీబీ అధికారులు వల పన్నారు. నేతన్న నేస్తం పథకంకు సంబంధించి లంచం తీసుకుంటుండగా వెల్ఫేర్ అసిస్టెంట్ కుమార్ ను రెడ్ హ్యాండెడ్ గా ఎసిబి అధికారులు పట్టుకున్నట్లు తెలిపారు.

హిందూ ధర్మం ఎంతో గొప్పది

విశాలాంధ్ర–పులివెందుల: హిందూ ధర్మం ఎంతో గొప్ప దని ఆధ్యాత్మిక వేత్తలు పేర్కొన్నారు. అనంతపురం జిల్లా పుట్లూరు మండలం శనగల గూడూరు గ్రామంలోని అభయాంజనేయ స్వామి ఆలయంలో గురువారం సమరసత పౌండేషన్ సేవా సమితి ఆధ్వర్యంలో హిందూ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నగర సంకీర్తన నిర్వహించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ ప్రాచీన కాలం నుంచి హిందూ ధర్మం ఎంతో ప్రాచుర్యం పొందిందని అన్నారు. సమస్త జీవకోటి సుఖ సంతోషాలతో ఉండాలని, అలాగే విశ్వసించిన వారికే కాకుండా అందరూ సుభిక్షంగా ఉండాలని కోరుకునేది హిందూ ధర్మం ఒక్కటే అన్నారు. శ్రీరామ నామం సకల జనులను కాపాడుతుందని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో మీడియా చైర్మన్లు యాగంటి బాలకృష్ణారెడ్డి, తాడిపత్రి రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

విశాలాంధ్ర–ప్రొద్దుటూరు: అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరిం చాలని రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తుంటే వారి సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం చెందిందని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరద రాజుల రెడ్డి పేర్కొన్నారు. గురువారం నెహ్రూ రోడ్డులోని తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడు తూ అంగన్‌వాడీ వర్కర్లు చేస్తున్న ఆందోళనకు తన మద్దతు తెలుపుతున్నానన్నారు. అలాగే ఇటీవల మహిళా ఎస్‌ఐ హైమావతిపై ఇసుక అక్రమ రవాణా చేస్తున్న అక్రమార్కులు రాళ్లదాడి చేసి గాయపరిచారన్నారు. ఈ ప్రభుత్వంలో పోలీసులకు కూడ రక్షణ లేకుండా పోయిందని, ఇక సామాన్యప్రజలకు ఎలాంటి రక్షణ ఉంటుం దని ఎద్దేవా చేశారు. దాడికి గురైన ఎస్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేసిన ఉన్నతాధికారులు దాడిచేసిన వారిని పట్టించుకోవడం పట్ల ఉన్న అంతర్యం తెలపాలన్నారు.

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర–కొండాపురం: అండన్వాడీ టీచర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్త సమ్మెలో భాగంగా కొండాపురంలో చేపట్టిన సమ్మెకు సీపీఐ, ఏఐటీయూసీలు సంఘీభావం ప్రక టించాయి. ఈ సందర్భంగా స్థానిక బైపాస్‌రోడ్డు నందు నిరసన చేపట్టి అనంతరం మానవహా రంగా ఏర్పడి తహసీల్దార్ కార్యాలయంకు వెళ్లి కార్యాలయం ఎదుట డిమాండ్లు పరిష్కరిం చాలని నినాదాలు చేస్తూ తహసీల్దార్ శోభన్‌బాబుకు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం నెలకు రూ.26వేలు జీతం ఇవ్వాలని, గ్రాట్యూటీ ఇవ్వాలని, పెన్షన్, భీమా సౌకర్యం కల్పించాలని, ఫేస్‌యాప్ తీసేయాలని, వేతనంతో కూడిన సెలవులు ఇవ్వాలని న్యాయమైన డిమాండ్ల ను పరిష్కరిం చాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి మనోహర్‌బాబు, ఏఐటీయూసీ మండల ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, అధ్యక్షులు సుబ్బారావు, తారాదేవి, పద్మ, జ్యోతి, శివపార్వతి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు ఆరోగ్యంపై అవగాహన

విశాలాంధ్ర– పోరుమామిళ్ల : మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలను ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్. గీత, తోమాస్ రెడ్డి చిత్తా దంప తులు సందర్శించి విద్యార్థినుల చదువు గురించి ఆరో గ్యం గురించి తెలుసుకున్నారు. తదనంతరం డాక్టర్. గీతా 8వ తరగతి నుండి ఇంటర్ వరకు చదువుతున్న 200 మంది అమ్మాయిలకు ఆరోగ్య అవగాహన సదస్సు నిర్వహించారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందాలి

విశాలాంధ్ర –మైలవరం : అర్హులైన ప్రతి కుటుం బానికి సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకోవా లని జమ్మలమడుగు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అధికారులను ఆదేశించారు.గురువారం సాయం త్రం మండల కేంద్రమైన మైలవరం లో ఆంధ్ర ప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎంపిపి సావిత్రి, చెన్న కేశవ రెడ్డి,జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి మహేశ్వర రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పాలనతో పేద, మధ్య తరగతి కుటుంబాలకు మన జగనన్న ప్రతి కుటుం బానికి అండగా నిలుస్తున్నార న్నారని అన్నారు. గ్రామ సచివాలయము పరిధిలో నాలుగున్న రేళ్లలో డీబీటీ, నాన్ డీబీటీ క్రింద దాదాపు రూ.35.35 కోట్లను పేదలకు అందిం చడం జరిగిందని . ప్రతి ఒక్కరూ ఈ సంక్షేమం సాగాల ని.. రాష్ట్రానికి మళ్లీ జగనే కావాలని ఆకాంక్షిస్తు న్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సావిత్రమ్మ, చేరెడ్డి చెన్నకేశవ రెడ్డి,మార్కెట్ యార్డ్ చైర్మన్ రమణారెడ్డి, సుబ్బ రాయుడు, సింగిల్ విండో ప్రెసిడెంట్ గురెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు వినయ్ కుమార్ రెడ్డి , దొడియం విష్ణు, వైఎస్సార్సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవిరెడ్డి మహేశ్వర్రెడ్డి,జెడ్పీటీసీ మహాలక్ష్మి, సర్పంచ్ సోను బాయ్, రాఘవ రెడ్డి, గురు వేణు, శేఖర్, అభిమానులు పాల్గొన్నారు.

టీడీపీ నాయకులు హుందాగా మాట్లాడాలి

విశాలాంధ్ర–కడప కార్పొరేషన్ : మా నాయ కులు ప్రజాసేవలోనే నిత్యం నడుస్తున్న అంజాద్ అన్నను విమర్శించే ముందు ఒక్క సారి ఆలోచించి మాట్లాడితే బాగుంటుందని వైసిపి నగ ర అధ్యక్షులు సుబ్బారెడ్డి, షఫీ, త్యాగరాజు, రఫీలు అన్నారు. ఈ సందర్భంగా గురువారం ఉపముఖ్య మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మా నాయకుడు అంజద్ భాష ఎప్పుడు ఎక్కడ దురుసు గా ప్రవర్తించారని అహంతో మాట్లాడరని అందరితో కలిసికట్టుగా ఉంటారని అటువంటి వ్యక్తిని మీరు ప్రెస్ మీట్‌లు పెట్టి మాట్లాడడం సరికాదు అన్నారు. గతంలో మీకు సవాల్ విశిరం నగరంలో2,150 కోట్లతో అభివృద్ధి చేశాం మీరు ఏడు రోడ్ల కోడలికి రమ్మని పిలిచాం పదే పదే మీరు అభివృద్ధి జరగలేదు అనడం సరికాదు అన్నారు. బుగ్గ వంక పరివాహక ప్రజలను అడగండి అభివృద్ధి చెపుతారు వరదలు వచ్చినప్పుడు శ్రీనివా సులు రెడ్డి మీరు ఎక్కడున్నారు. ప్రజ లకు సేవ చేసింది మేము అని తెలిపారు. కడప నగరంలో త్వరలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ క్యాన్సర్ హాస్పిటల్ ప్రజలకు అంకితం చేస్తున్నట్లు తెలిపారు. ఏదో ఎన్నికల సమయం కదా నాలుగు ప్రెస్ మీట్ లు పెట్టి మాట్లాడితే ప్రజలు నమ్ముతారను కుంటారేమో ప్రజలు నమ్మరు ప్రజలకు ఏమి కావాలో ఆలోచించండి ప్రజల తరపున మాట్లా డండి అంతేకానీ రాజకీయం కోసం నగరంలో లేని కొత్త సాంప్రదాయాన్ని తీసుకురావద్దని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బంగారు నాగయ్య యాదవ్, సిహెచ్ వినోద్ కుమార్, నాయకులు జయచంద్రారెడ్డి పాల్గొన్నారు.

..లక్ష్యాలను అధిగమించాలి : కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి) డిఆర్‌ఓ గంగాధర్ గౌడ్ పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనం తరం అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని... జగనన్న కాలనీలో మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని... లక్ష్యం దిశగా త్వరితగతిన ఇండ్లను పూర్తి చేయించాల న్నారు. జిల్లాలో జరుగుతున్న ప్రయారిటీ బిల్డింగ్స్ నిర్మాణంను వేగవంతం చేయాల న్నారు. రబీ సీజన్ లో సాగులో ఉన్న పంటల సస్యరక్షణ చర్యలను క్షేత్ర స్థాయిలో వ్యవసాయాధికా రులు పరిశీలించి సూచనలు, సలహాలు ఇవ్వాలన్నారు. “ఆడుదాం ఆంధ్రా” క్రీడా పోటీలపై విస్తృతంగా అవగాహన కల్పించి.. క్రీడాకారులను, ప్రేక్షకులను ప్రోత్సహించేలా చర్యలు చేపట్టాల న్నారు. జిల్లాలో సీజనల్ వ్యాధులు, మలేరియా, డెంగ్యూ కేసులపై దృష్టి పెట్టాలని.. హైరిస్క్ గర్భవతులకు సకాలంలో వైద్య సేవలు అందాలన్నారు. బాలింతలు, కౌమార బాలికలకు రక్తహీనత లేకుండా ప్రణాళిక ప్రకారం పౌష్టికాహారం, మందులు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించాలన్నారు.

జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

విశాలాంధ్ర–రామాపురం : రాయచోటి నియోజకవర్గం లో జనసేన పార్టీ బలోపేతా నికి కృషి చేయాలని జనసేన రాజకీయ వ్యవహారాల చైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు. మండలంలోని కసిరెడ్డి గారి పల్లె పంచాయతీ కొత్తపల్లి కు చెందిన బాలిశెట్టి చంద్రమౌళి గురువారం నాదెండ్ల మనోహర్ పిలుపుమేరకు విజయవాడలోని జనసేన పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన కలిశా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో బలిజ సామాజిక వర్గం అధికంగా ఉండడంతో వారందరినీ ఒక దాటిపైకి తీసుకువచ్చి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన తెలిపారు సామాజిక వర్గం తో పాటు పవన్ కళ్యాణ్ అభిమానులను అన్ని సామాజిక వర్గాల వారిని కలుపుకొని పార్టీ బలోపేతానికి కృషి చేయాలి అన్నారు ఆయన వెంట మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

... ఆందోళన ఉధృతం

(మొదటి పేజీ తరువాయి) ప్రస్తావన చేస్తే అధికార పార్టీ మంత్రి ప్రజాప్రతినిధులు కరువు పై అవహేళన చేయడం వారి అహంకారానికి పరాకాష్ట అన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో రైతాంగ ప్రభుత్వా లు ఆలించడం లేదని రాబందుల ప్రభుత్వాలుగా మారాయని వారు తీవ్రంగా విమర్శించారు. కరువు తుఫాను పై స్పందించకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి రామయ్య, ఎల్ నాగ సుబ్బారెడ్డి, యం. వి సుబ్బారెడ్డి, సి బసురునిస, సి సుబ్రహ్మణ్యం, పి చంద్రశేఖర్, ఎన్ వెంకట శివ, వీరశేఖర్, జి వేణుగోపాల్, కే.సి.బాదుల్లా, రైతు సంఘాల జిల్లా ప్రధాన కార్యదర్శులు పి భాస్కర్, దస్తగిరి రెడ్డి, మనోహర్ రెడ్డి, యానాదయ్య, మునయ్య, ఓబయ్య, పడిగే వెంకటరమణ, జనసేన నాయకులు పత్తి విశ్వనాథ్, సిపిఐ నాయకులు మిడుతూర్ ప్రసాద్, ఏఐవైఎఫ్ దస్తగిరి, పి.మస్తాన్, పిసిఎం రాజు, బాల ఓబయ్య, వరప్రసాద్, పి మల్లికార్జున, పివి రమణ, పద్మావతి, గౌసియా, భాగ్యలక్ష్మి, పుల్లయ్య, రామ్మూర్తి, ఆర్ బాబు, బ్రహ్మం, సంజయ్, చైతన్య, హరి, నాగార్జున, చంద్ర, అరుణ్, తేజ, నారాయణ, రమణారెడ్డి, శంకర్ రెడ్డి, చిన్నపరెడ్డి, వెంకటరమణ పాల్గొన్నారు.

సర్వేంద్రియానాం నయనం ప్రధానం

విశాలాంధ్ర–వేంపల్లె: సర్వేంద్రియా నాం నయ నం ప్రధాన మని అస్తమా లజీ డాక్టరు యేసురత్నం అన్నారు. స్థానిక వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ప్రిన్సిపల్ చెరసాల యోగాంజేయులు ఆధ్వర్యంలో నేత్రాలు–తీసుకోవాల్సిన జాగ్రత్తలు అను అంశంపై విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యేసురత్నం మాట్లాడుతూ కాలానుగుణంగా మారుతు న్న పరిస్థితులకు అనుగుణం గా ఆహార విషయాలలు తగు జాగ్రత్తలు తీసుకోకపోతే దృష్టిలోపం ఏర్పడుతుం దన్నారు. దాని నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆయన విపులంగా వివరించారు ఈ సందర్భంగా 150 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. దోష నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించా రు. కార్యక్రమం లో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు ఓబులరెడ్డి, మల్లేశ్వరమ్మ, అధ్యాపకులు, పాల్గొన్నారు.

ఎలక్ట్రిసిటీ బిల్లులతో పింఛనుకు ముడిపెట్టడం దారుణం

విశాలాంధ్ర–ప్రొద్దుటూరు: ఎలక్ట్రిసిటీ బిల్లులతో పెన్షన్‌కు ముడి పెట్టడం దారుణం అని 33వ వార్డు కౌన్సిలర్ గాజుల శివజ్యోతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హత కలిగిన వృద్ధులు, వికలాంగులు, వితంతువులు కొత్తగా పెన్షన్ ధరఖాస్తు చేసుకోవాలంటే ఈ రాష్ట్ర ప్రభుత్వం నిబంధనలో ప్రతి పెన్షన్‌దారునికి ఎలక్ట్రిసిటీ బిల్లు కావాలని సచివాల యం సిబ్బంది అడుగుతున్నారని, అయితే ఈ రాష్ట్రంలో ఎన్నో రకాల సంచార జాతుల వాళ్లు భిక్షాటన చేసుకునే వాళ్లు ఓల్డ్ ఏజ్ హోంలో ఉన్న వాళ్లు ఉన్నారని, మరి వీరందరు కరెంటు మీటర్ సర్వీస్ నెంబర్‌ను ఎక్కడి నుండి తెచ్చుకోవాలి, ఎలా పెన్షన్ తీసుకోవాలని ప్రభు త్వాలే సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. కావున జిల్లా కలెక్టర్ ఈ విశయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొని పోయి వెంటనే అర్హత కలిగిన పెన్షన్‌దారులకు ఆధార్, రేషన్ కార్డునే అర్హతగా తీసుకోవాలని, కరెంట్ మీటర్ సర్వీస్ నంబర్ విధానాన్ని రద్దుచేయాలని ఆమె కోరారు.

ప్రభుత్వం గుర్తించడం హర్షించదగ్గ విషయం

విశాలాంధ్ర–ప్రొద్దుటూరు: కుంటి మల్లారెడ్లను ప్రభు త్వం గుర్తించడం ఎంతో హర్షించదగ్గ విశయం అని కుంటిమల్లారెడ్డి సంఘం జాతీయ అధ్యక్షులు కత్తి వెంకటసుబ్బారెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 32తెగల వంశం కుంటి మల్లారెడ్డి వంశం అని, 60సంవత్సరాలు గుర్తింపులేని కుంటి మల్లారెడ్డి లను ప్రభుత్వం గుర్తింపుఇవ్వడం పట్ల ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికు, ప్రభుత్వ పెద్దలకు కృతజ్ఞతలు తెలుపుచున్నామని అన్నారు. కుంటి మల్లారెడ్డిల వంశస్థులు, కులస్థులందరు సంఘటితం కావాలన్నారు.

విద్యుత్‌ను పొదుపుగా వాడాలి

(మొదటి పేజీ తరువాయి) వేయకూడదన్నారు. ఇళ్లలో సోలార్ హీటర్లు ఏర్పాటు చేసుకుంటే విద్యుత్ ఖర్చు చాలా వరకు తగ్గుతుందన్నారు. ఈ సందర్భంగా ఏపీఎస్పీడీసీఎల్ డివిజన్ కార్యాలయం నుండి బంగ్లా వరకు విద్యుత్ అధికారులు సిబ్బంది ప్లే కార్డులు చేతపట్టుకొని మహోద్యమంగా విద్యుత్ పొదుపును తీర్చిదిద్దుదాం, విద్యుత్ విలువైనది వృధా కాకుండా కాపాడుదాం, స్టార్ రేటెడ్ గృహోప కరణాలతో కరెంట్ బిల్లు ఆదా ఇంధనం ఆదా.. అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించా రు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్పీడీసీఎల్ ఈఈ చంద్రశేఖర్ రెడ్డి, డిఈఈలు చాంద్ భాషా, విజయ్ కుమార్ రెడ్డి, ఏఈలు నరేంద్ర నాథ్ రెడ్డి, రామాంజనేయులు, నాగరాజు, గిరిధర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వివాహిత దారుణ హత్య

విశాలాంధ్ర-పులివెందుల: ఓ వివాహిత దారుణ హత్యకు గురైన సంఘటన పులివెందుల పట్టణం లో గురువారం చోటు చేసుకుంది. వివరాలిలా వున్నాయి. పట్టణంలోని జెండామాను వీధిలో జానకీ బాలవాసులు దంపతులు కాపురం ఉంటుందన్నారు. వీరిలో జానకీ భర్త వాసు థర్మల్ సమీపంలోని కలమల్ల పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబు ల్‌గా పనిచేస్తున్నారు. ఈ సంఘటనకు సంబంధించి మృతురాలి తండ్రి ఈశ్వరయ్య కథనం మేరకు వివరాలిలావున్నాయి. 13వ సంవత్స రాల క్రితం కానిస్టేబుల్ బాల వాసుకు కుమార్తె ను ఇచ్చి వివాహ మైంది. వివాహం అనంతరం కొన్నాళ్లకు అల్లుడు మద్యానికి బానిస య్యాడు. మద్యం మత్తులో తమ కుమార్తెను హింసించేవాడు. అంతే కాకుండా కడపలో ఒక మహిళతో వివాహే తర సంబంధం పెట్టు కున్నాడు. ఈ విషయానికి సంబంధించి తాము పెద్ద మనసు తో మాట్లాడి ఇక నుంచి బాగా ఉంటూ మా కూతుర్ని బాగా చూసు కోవాలని చెప్పాము. ఆ ప్రాంతానికి చెందిన కొంత మంది గురువా రం మా బంధువులకు ఫోన్ చేసి గొంతు నులిపి చంపేశానని చెప్పడంతో మేము వెంటనే పోలీస్ స్టేషన్ కి వెళ్లి అక్కడ పోలీసులు తీసుకుని వెళ్లి చూడగా మా బిడ్డ బాత్రూం లో చనిపోయి ఉండ టాన్ని గమనించామన్నారు. తన కుమార్తె హత్యలో వాసు కుటుంబ సభ్యులు ప్రోత్సాహం ఉంటుందని, మాకు న్యాయం జరిగేలా చూడా లని, కోరారు. సంఘన స్థలానికి అర్బన్ సీఐ రాజు, ఎస్సై అరుణ్ రెడ్డి లు అక్కడికి వెళ్లి పరిశీలించారు. తండ్రిఐ తండ్రి ఫిర్యాదు మేం కు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఎమ్మార్వో కార్యాలయం చుట్టూ తిప్పుకుంటున్నారని రైతు ఆవేదన

విశాలాంధ్ర -సుండుపల్లె: దళిత బడుగు బలహీన వర్గాలకు తాసి ల్దార్ కార్యాలయంలో న్యాయం జరగడంలేదని దళిత సామాజిక కార్యకర్త వీరనాగయ్య ఆరోపించారు. దీనికి నిదర్శనం సుండుపల్లి గ్రామానికి చెందిన రైతు వీరనాగయ్య అనే నేను గత సంవత్సరము నుంచి తనకున్న 30 సెంట్లు భూమిని సబ్ డివిజన్ కొరకు సచివాల యం ద్వారా దరఖాస్తు చేసుకోవడం జరిగిందని సంబంధించిన అధికారులు కాలయాపన చేయడమే కాకుండా మండల సర్వేలకు అపీల్ చేసుకోవాలని తెలిపినారు. ఈ క్రమంలో మండల సర్వే కూడా రెండు నెలల క్రితం అపీల్ కి వెళ్లడం జరిగినది దీనిపై ఎలాంటి సమస్య పరిష్కరించకపోగా గురువారం మండల ఎమ్మా ర్వో మహేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఈ సమస్య మా పరిధిలో లేదని తెలిపినారు ఒక చదువుకున్న వ్యక్తిగా దళిత సామాజిక కార్యకర్తగా నాకు ఇలాంటి సమస్య ఎదురైనప్పుడు సామాన్య ప్రజలు కు ఎలా న్యాయం చేస్తారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కావున సుండుపల్లె మండలం ఎమ్మార్వో ఆఫీస్ లో జరిగే సామాజిక న్యాయం ఇదేనా అని ఆయన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఆరోగ్యశ్రీని అపర సంజీవనిలా మార్చిన జగన్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఆరోగ్య శ్రీ పథకాన్ని ముఖ్య మంత్రి వైయస్ జగన్మో హన్ రెడ్డి అపర సంజీ వనిలా మార్చారని వైయస్ఆర్సీపీ రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్ ఖాన్ అన్నారు. గురువారం తన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వం ఆ పథకాన్ని నిర్వీర్యం చేసి అనారోగ్యశ్రీగా మార్చింది అన్నారు. ప్రైవేట్ హాస్పిట ల్స్ కు చెల్లించాల్సిన బకాయిలు కూడా చెల్లించకుండా మోసం చేసిం దన్నారు. 108, 104 వాహనాలకు డీజిల్ కూడా పోయ కుండా మూలన పడేసారన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి సీఎం అయిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా కొత్త వాహనాలను కొను గోలు చేశారన్నారు. ఆరోగ్యశ్రీలో 3500 కు పైగా వ్యాధులను చేర్చి మేలు చేశారన్నారు. తాజాగా ఆరోగ్యశ్రీ కింద ఉచితంగా వైద్యం చేసే ఖర్చును 5 లక్షల నుంచి 25 లక్షలకు పెంచడం హర్షనీ యమన్నా రు. పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఉచితంగా వై ద్యం చేయించుకోవడానికి ఇది ఎంతగానో దోహదపడుతుందన్నారు.

యువకుడు ఆత్మహత్య

విశాలాంధ్ర - మదనపల్లి : ఉరి వేసుకుని ఓ యువకుడు బలవన్మ రణం చెందిన విషాదకర సంఘటన బుధవారం రాత్రి మదనపల్లి మండలంలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. మదన పల్లి మండలంలోని కోళ్ల బైలు పంచాయతీ కట్లాటపల్లికి చెందిన చంద్రశేఖర్ రెడ్డి ఒక గానక కుమారుడు ఓం ప్రకాష్ రెడ్డి (23) కుటుంబ కలహాల కారణంగా ఇంట్లోనే ఉరి వేసుకుని ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. సమాచారం అందుకున్న మదనపల్లి తాలూకా పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

చిరు వ్యాపారస్తులకు అండగా ఉంటాం

విశాలాంధ్ర -రాజంపేట: రాజంపేట పట్టణ కేంద్రంలో ఉన్నటువంటి చిరు వ్యాపారుల కు అన్ని వేళలా అందుబాటులో ఉంటూ వారి అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తామని రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు అన్నారు. గురువారం తన క్యాంప్ కార్యాలయం నందు రాజంపేట ఫ్రూట్స్ మర్చంట్ వ్యాపారస్తులు వారి అసోసియేషన్ తరపున మర్యాదపూర్వకంగా తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజును కలిసి ఫ్రూట్స్ మర్చంట్ వ్యాపారస్తులు సమస్యలను ఆయన దృష్టికి తీసుకు వచ్చారు. ఈసందర్భంగా జగన్ మోహన్ రాజు మా ట్లాడుతూ టిడిపి ప్రభుత్వ హయాంలో మున్సిపాలిటీల్లో గేట్ టాక్స్ 20 రూపాయలు వసూలు చేస్తే నేడు వైసిపి ప్రభుత్వ హయాంలో అదనంగా 40 రూపాయలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. అంతేకాకుండా డా ఫ్రూట్స్ వ్యాపారస్తు లకి షెల్టర్,కార్మికులకి ఇండ్ల స్థలాలు,ఫ్రూట్స్ వ్యాపారస్తులకి ప్రభుత్వం గుర్తింపు కార్డులను మంజూరు చేయాలని జగన్ మోహన్ రాజు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో పెద్ద ఎత్తున ఫ్రూట్స్ మర్చంట్ వ్యాపారస్తులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు టీవీ వితరణ

విశాలాంధ్ర- లక్కిరెడ్డిపల్లి : ప్రపంచ దివ్యాం గుల దినోత్స వం సంద ర్భంగా మండల కేంద్రమైన లక్కిరెడ్డిపల్లి లోని భవిత కార్యాలయంలో చదువు తున్న దివ్యాంగులకు ఉపాధ్యాయులు మూడే సూర్యుడు నాయక్ బుక్కే కృష్ణవేణి దంపతులు గురువారం దివ్యాంగులకు 10000 రూపాయలు విలువచేసే టీవీని వితరణ చేశారు ఈ సందర్భంగా ఎంఈఓ వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ దివ్యాంగు లు కు చేయూతనివ్వడం వారి తోడ్పాటుకు దోహ దపడడం ఎంతో గొప్ప విషయం అన్నారు ప్రభుత్వ ము కదలలేని దివ్యాం గులకు 3000 రూపాయలు ఇంటి వద్దకు ఇవ్వడం అలాగే పాఠశాలకు వచ్చే విద్యార్థులకు ఆటో చార్జీలు ఇవ్వడం దీంతో విద్యార్థులు వీటిని సద్వినం చేసుకోవాలన్నారు తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారిని మంచి విద్యాబుద్ధులు నేర్పిం చాల న్నారు అలాగే ఈ దాతలు దివ్యాంగుల సంతోషం కోసం వారు ఈ లోకంలో కనిపించిన దృశ్యాలు చూడాలని వారు ఆనందం కోసం టీవీ వితరణగా ఇవ్వడం గొప్ప విశేషం అన్నారు అంతేకాకుండా దాతలు ముందు కు వచ్చి ఈ దివ్యాంగులకు దివ్యాంగులకు చెయ్యి నివ్వాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులు రెడ్డన్న సుజాత సుబ్బలక్ష్మమ్మ ఐ ఈ డి ఉపాధ్యా యులు రామ్మోహన్ మనోహర్ ఉపాధ్యాయులు జయంతి వరలక్ష్మి మహాలక్ష్మి నారాయణ నాయక్ జయంతి ఉమాబాయి ఓబయ్య పాల్గొన్నారు.

చంద్రబాబు పాలన రాష్ట్రానికి అవసరం

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్ : తెలుగుదేశం పార్టీ జాతీయ నాయకులు నారా చంద్రబాబు నాయుడు పాలన రాష్ట్రానికి ఎంత అవసరమని తెలుగుదేశం పార్టీ కడప నియోజకవర్గ ఇన్చార్జ్ మాధవ రెడ్డి అన్నారు గురువారం బాబు షూటి భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమంలో ఇంటింటి ప్రచారంలో భాగంగా ఆమె మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని ఆ పార్టీ కడప బాధ్యరాలు మాధవి. పేర్కొన్నారు. కడప నగరంలోని రెండో డివిజన్ పరిధిలోని దేవుని కడపలో ఈసందర్భం గా ఆమె ఇంటింటా తిరుగుతూ తెదేపా మినీ మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా మాధవి మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచకాలు పెరిగి పోయాయని కడప నగరంలో కూడా దోపి డీలు, కబ్జాలు పెరిగిపో యాయన్నా రు. రేపటి రోజు మళ్లీ అధికారంలోనికి వైకాపా వస్తే పేదలు, మధ్య తరగతి ప్రజలు తిరగలేని పరిస్థితి వస్తుం దన్నారు. సంక్షేమ, అభివృద్ధి పాలన రావాలంటే చంద్రబాబు ముఖ్య మంత్రి కావాల్సిం దేనన్నారు. ప్రజలంతా పునరా లోచించి తెదేపాకు సంఘీభావం ప్రకటించాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో ఎద్దుల శంకర్, బొజ్జ తిరుమలేష్, కృష్ణారెడ్డి, పార్వతి, ప్రణవతి, శివారెడ్డి పాల్గొన్నారు.

పేదల పాలిట వరం గరీబ్ కళ్యాణ్ యోజన

విశాలాంధ్ర - చెన్నూరు : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గరీబ్ కళ్యాణ్ అన్నయోజన పథకం కింద పేద ప్రజలకు ఉచితంగా పంపిణీ చేస్తున్న బియ్యం వరంలాంటిదని బిజెపి మండల అధ్యక్షులు గాడి భాస్కర్ పేర్కొన్నారు. గురువారం బీజేవైఎం జిల్లా జనరల్ సెక్రటరీ బత్తిని ప్రతాప్,సోషల్ మీడియా కో కన్వీనర్ భరత్ రెడ్డితో కలిసి రేషన్ ఇచ్చే వాహనాలకు మోడీ బొమ్మను అతికించారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ పేద ప్రజల పట్ల చిత్తశుద్ధితో బిజెపి కేంద్ర ప్రభుత్వం గరీబ్ కళ్యాణ్ అన్నయోజన పథకాన్ని మరో 5 ఏళ్ల వరకు పొడగించడం శుభపరిణామన్నారు. కరోనా సమయంలో ప్రధాని నరేంద్రమోడీ ఈ పథకాన్ని ప్రారంభించారన్నారు. దీంతో దేశంలోని 80 కోట్ల మంది ప్రజలకు ఉచితంగా బియ్యం పంపిణీ జరుగుతోందన్నారు. అలాగే ఉచితంగా కరోనా వ్యాక్సిన్ కూడా అందించా రన్నారు. అగ్రవర్ణ పేదలకు 10 శాతం రిజర్వేషన్లు, ట్రిపుల్ తలాక్, 370 ఆర్టికల్ రద్దు లాంటి సాహ సోపేతమైన నిర్ణయా లతో ప్రధాని మోడీ అలు పెరగని సేవలు చేస్తున్నారన్నారు. ముద్ర యోజన, బేటిపడావో-బేటిబచావో, సుకన్య సమృద్ధి యోజన, కిసాన్ సమ్మాన్ నిధి, పిఎం ఆవాస్ యోజ న, జల్ జీవన్ మిషన్, ఆయుష్మాన్ భారత్ తదితర 306 సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. అంతే కాకుండా స్మార్ట్ సిటీ కింద రాష్ట్రంలోని కాకినాడ, తిరుపతి, అమరావతి, విశాఖపట్నం లను గుర్తించి కేంద్ర నిధులతో అభివృద్ధి చేపట్టడం జరుగుతోం దన్నారు. దేశాన్ని ప్రగతి పథంలో నడిపిస్తూ.. అంతర్జాతీయ స్థాయిలో భారత్ ను అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రధాని మోడీ కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయ కులు శ్రీనివాస్ రాజు, శివ రెడ్డి లోమాడ శివా రెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పాలకొండల్లో వైవీయూ బోటని విద్యార్థులు

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగివేమన విశ్వవిద్యాలయం వృక్షశాస్త్ర విద్యార్థులు క్షేత్ర పర్యటనలో భాగంగా పాలకొండలను సంద ర్శించారు. వృక్షశాస్త్ర ఆచార్యులు ఎ.మధు సూదన్ రెడ్డి పర్యవేక్షణలో బయలుదేరిన విద్యార్థులు మొక్కల శాస్త్రీయ నామాలు, స్థానిక నామాలు, అవి ఏ జాతికి చెందినవి అనే వివరాలను ప్రత్యక్షంగా చూసి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆచార్య మధు సూదన్ రెడ్డి విద్యార్థులకు అరుదైన మొక్కలు, అంతరించిపోయిన జాతుల గురించి వివరించారు. తూర్పు కనుమల్లో కనుమల్లో పెరుగుతున్న మొక్కలను పరిచయం చేశారు. క్షేత్ర పర్యటన ఆసక్తిని కలిగించిందని, పాఠ్యాంశాల్లోని మొక్కలను పాలకొండలో ప్రత్యక్షంగా చూసి, వాటి గురించి తెలుసుకో వడం చక్కటి అనుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు హెర్బేరియం కోసం మొక్కలను సేకరించారు.

సాయి గోల్డ్ ప్లాజా ప్రారంభం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని యర్రగుంట్ల బైపాస్ రోడ్డులోని భారత్ థియే టర్ వద్ద నూతనంగా నిర్మించిన సాయి గోల్డ్ ప్లాజాను జమ్మలమడుగు ఆస్థాన-ఏ- గౌసియా పీఠాధిపతులు హజరత్ సయ్యద్ షా గౌస్‌పీర్ ప్రారంభించారు. వారికి యాజ మాన్యం ప్రత్యేకంగా స్వాగతం పలికారు.

దెబ్బతిన్న అరటి తోటల పరిశీలన

విశాలాంధ్ర -రాజంపేట: రాజంపేట మండలం హస్తవరం పంచాయతీ పరిధిలో మిచాంగ్ తుఫాను వల్ల దెబ్బతిన్న అరటి తోటలను రాష్ట్ర ప్రభుత్వ ఉద్యాన సలహాదా రులు సంబటూరు ప్రసాద్ రెడ్డి పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ పంట నష్ట పరిశీలన పారదర్శకంగా చేయాలని, నష్టపోయిన ప్రతి రైతు పోలాన్ని పరిశీలించాలని ఆర్ బి కే సిబ్బందికి తెలిపారు. నష్టపోయిన ప్రతి రైతుకు ఇన్పుట్ సబ్సిడీ అందేలాగా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రైతులకు న్యాయం చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజంపేట నియోజకవర్గ వ్యవసాయ జిల్లా సలహా కమిటీ సభ్యులు శివరామరాజు, వ్యవసాయ అధికారి సాగరిక, హెచ్ఈఓ పూర్ణచంద్ర, ఆర్ బి కే అధికారులు పాల్గొన్నారు.

ఎస్ఐ హైమావతిపై దాడి చేసిన వారిని శిక్షించాలి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: బి.సి అధికారి ఎస్ఐ హైమావతిపై దాడి చేసిన వారిని పట్టుకొని శిక్షించాలని జనసేన పార్టీ నాయ కుడు మాదాసు మురళీ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ఆయన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలీస్ ఉన్నతాధికారిపైన దాడులు చేస్తే ఇంతవరకు పట్టుకోక పోవడం దారుణం అన్నారు. ఆ అధికారి బీసి అయినందునే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని బీసి వర్గ కులస్థులలో అనుమానం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఒక బీసీ ఉన్నత మహిళా అధికారిపై దాడులు చేస్తే స్పందించలేని యంత్రాంగం సామాన్యులకు ఏ మాత్రం ఈ ప్రభుత్వం భద్రత కల్పిస్తున్నారో అర్థం అవుతున్నారు. నిజాయితీగా పనిచేసే అధికారులు తమ వాట వినకపోతే దాడులు చేయడం, లేక లూప్‌లైన్‌లోకి పంపడం జరుగుతుందన్నారు. దాడి చేసిన వారిని అరెస్ట్ చేయనిపక్షంలో ఈ ప్రభుత్వం బీసీల ఆగ్రహానికి గురికాక తప్పదని ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ సమావేశంలో జనసైనికులు బాలకృష్ణారెడ్డి, వాసుదేవ్, రాఘవ, చాంద్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి: జనసేన

విశాలాంధ్ర - రాజంపేట: అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను నెర వేర్చాలని కోరుతూ గత మూడు రోజులుగా అంగన్వాడీ కార్యకర్తలు హెల్పర్లు చేస్తున్న రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మెకు జనసేన పార్టీ నాయకులు అతికారి దినేష్ సంఘీభావం తెలిపారు. అంగ న్వాడీలు ఐసిడిఎస్ కార్యాల యం వద్ద చేస్తున్న నిరసనలో గురువారం తన సంపూర్ణ మద్దతును తెలి య జేశారు. న్యాయపరమైన అంగన్వాడీల డిమాండ్లు నెరవేర్చడం ప్రభుత్వ బాధ్యత అని గుర్తు చేశారు. అంగన్వాడీలు ఎదుర్కొం టున్న సమస్యలు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం అయ్యేవరకు అంగన్వాడీలకు జనసేన అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

యల్లటూరు శ్రీనివాస రాజు సంఘీభావం: తమ న్యాయమైన డిమాండ్లను నెర వేర్చాలని కోరుతూ గత మూడు రోజులుగా అంగన్వాడీ కార్యకర్తలు హెల్పర్లు చేస్తున్న రాష్ట్ర వ్యాప్త నిరవధిక సమ్మెకు మాజీ డిఆర్డిఏ అధికారి, రాజంపేట జనసేన నాయకులు యల్లటూరు శ్రీనివాసరాజు సంఘీ భావం తెలిపారు. అంగ న్వాడీలు ఐసిడిఎస్ కార్యాలయం వద్ద చేస్తున్న నిరసనలో గురు వారం శ్రీనివాసరాజు పాల్గొని తన సంపూర్ణ మద్ద తును తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో.. రాజంపేట జనసేన నాయకులు ఆకుల చలపతి, నాసర్ ఖాన్ ,పివిఆర్ కుమార్, చౌదయ్య, అభి గారి గోపాల్, కాపు సంక్షేమ సేన అన్నమయ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శరత్ బాబు, మరియు జనసేన పార్టీ రాయలసీమ కోఆర్డినేటర్ కుప్పాల జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శిగా ఆర్.ఎస్.

విశాలాంధ్ర-యర్రగుంట్ల : వైసీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శిగా ఎర్రగుంట్ల పురపాలికకు చెందిన ఆర్.ఎస్.షాహీద్‌ను నియమిస్తూ ఆ పార్టీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటి వరకు జిల్లా ప్రధాన కార్యదర్శిగా సేవలందించిన ఆర్.ఎస్. షాహీద్‌ను రాష్ట్ర కమిటీలోకి తీసుకోవడం పట్ల ఈ ప్రాంత వైసీపీ లో, ముఖ్యంగా 14వ కౌన్సిల్ వార్డులో హర్షం వ్యక్తమవుతోంది. ప్రస్తుతం షాహీద్ తల్లి జంషిద్ పురపాలిక 14వ వార్డు కౌన్సిలర్‌గా వ్యవహరిస్తున్నారు. రాజకీయ రంగంలో చురుకుగా వ్యవహరిస్తున్న షాహీద్ స్థానిక ఎమ్మెల్యే డా.సుధీర్‌రెడ్డి ముఖ్య అనుచరుడిగా గుర్తింపు పొందారు. షాహీద్ మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి రాష్ట్ర కమిటీలో స్థానం కల్పించడం పట్ల సంతో షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి, కడప పార్లమెంటు సభ్యులు అవినాష్‌రెడ్డి, జమ్మలమడుగు ఎమ్మెల్యే డా.సుధీర్ రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు. జరగబోవు ఎన్నికల్లో పార్టీ విజయానికి తనవంతు కృషి చేస్తానని షాహీద్ స్పష్టం చేశారు.

అంగన్వాడి కార్యకర్తలకు కనీస వేతనం ఇవ్వాలి

విశాలాంధ్ర-కడప రూరల్ : మూడవరోజుకు చేరిన అంగన్వాడి కార్యకర్తలు సమ్మెలో భాగంగా కడప నగరంలో పెద్ద ఎత్తున కడప ఐసిడిఎస్ ప్రాజెక్ట్ రూరల్ ఆఫీస్ దగ్గర వినూత్న రీతిలో అంగన్వాడీ కార్యకర్తలు మోకాళ్లపై నిరసన వ్యక్తం చేశారు. ఈ ఆందోళనకు మద్దతుగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.నాగ సుబ్బా రెడ్డి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. అంగన్వాడీలకు సిఎం జగన్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఏఐటీ యూసీ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. నాగ సుబ్బారెడ్డి, ఎఐటియుసి కడప నగర ప్రధాన కార్యదర్శి మద్దిలేటి డిమాండ్ చేశారు. గురువారం అంగన్వాడీ కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తం గా చేస్తున్న సమ్మెలో భాగంగా ఐసిడిఎస్ కడప రూరల్, అర్బన్ కార్యాలయం ఎదుట ఏఐటీయూసీ, సిఐటి యు, అంగన్వాడీ కార్యకర్తల యూని యన్ ఆధ్వర్యం లో అంగన్వాడీ కార్యకర్తలు మోకాళ్లపై నిర సన వ్యక్తం చేశారు. మూడ వరోజు నిరవధిక సమ్మె చేశారు. కరో నా కాలంలో ఇంటింటికి తిరిగి గర్భిణులు, బాలింతలు, పిల్లలకు పౌష్టికాహారాన్ని అందజేశారని చెప్పారు. అలాంటి వర్కర్లకు కేంద్ర – రాష్ట్ర ప్రభుత్వాలు తక్కువ వేతనాలు ఇస్తూ వెట్టిచాకిరి చేయిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కరోనా సోకి వందలాదిమంది స్కీమ్ వర్కర్లు చనిపోయిన కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోలే దని, అంగన్వాడి వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు.

ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులకు పిజిఎస్ సర్టిఫికెట్ తప్పనిసరి!

విశాలాంధ్ర- రాయచోటి రూరల్ : ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన పంటలకు పిజిఎస్ ఆర్గానిక్ సర్టిఫికెట్ పొందడం వల్ల మార్కెట్లో వ్యవ సాయ ఉత్పత్తులను 25% అధికంగా అమ్ముకోవచ్చని అన్నమయ్య జిల్లా వ్యవసాయ శాఖ సలహా మండలి సభ్యులు దిన్నెపాడు రవిరాజు పేర్కొన్నారు. రాయచోటి ఎన్జీవో హోమ్‌లో రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో పిజిఎస్ సర్టిఫి కేషన్ వల్ల కలిగే లాభాల ను ఎన్ఎఫ్ఏ పున్నారావు తెలియజేయడం ప్రకృతి రైతులకు వరం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రసా యనిక ఎరువులు పురుగుమందులు వాడకుండా ప్రకృతిసేద్యా న్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సహిం చడం ప్రకృతివ్యవసాయ రైతులకు చాలా మంచి దన్నారు. అన్నమయ్య జిల్లాలోని అన్ని మండలాల రైతన్నలు కూడా ప్రకృతి వ్యవసాయం వైపు దృష్టి సారించి పురుగుమందులు వాడకుండా మూడు సంవత్సరాలు ప్రకృతి వ్యవసాయం చేయడం ద్వారా పిజిఎస్ గ్రీన్ మరియు పిజిఎస్ ఆర్గానిక్ సర్టిఫికెట్లను పొంది ఆహార భద్రత ప్రజల కు ఆరోగ్యం అందించాలని ఆయన కోరారు. అగ్రికల్చర్ ,హార్టికల్చర్ పౌల్ట్రీ ,మాంసపు ఉత్పత్తులను కూడా సేంద్రీయ పద్ధతుల ద్వారా ప్రజలకు అందించినప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందన్నారు మామూలుగా పండించిన పంటల కంటే ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన ఉత్పత్తులు పి జి ఎస్ సర్టిఫికెట్ పొందడం వల్ల ఇతర దేశాలకు కూడా ఎగుమతులు చేసి అధిక ఆదాయాలను రైతన్నలు పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఎం రామకృష్ణంరాజు సీనియర్ టిఎల్ ప్రభాకర్, ఎన్ఎఫ్ఏ పున్నారావు, పవన్, అశోక్ అన్ని మండలాల యూనిట్ ఇన్చార్జిలు మార్కెటింగ్ ఎంటిఎస్‌లు, సిఆర్పిలు తదితరులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : ఏఐటీయూసీ నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షునిగా పిడుగు పీరయ్య, కార్యదర్శిగా షేక్ మహమ్మద్ హుస్సేన్ (సఫా) ఏకగ్రీవ ఎన్నికయ్యారు. పోరుమామిళ్ల పట్టణంలో మహాసభ నిర్వహించడం జరిగింది. ఈ మహాసభలో అధ్యక్ష కార్యదర్శులతో పాటు కోశాధి కారిగా మెరుగ రమేష్, రేణుకమ్మ, ఉపాధ్యక్షులుగా వెంకటేశ్వర్లు, బాలయ్య, సహాయ కార్యదర్శులుగా కోడూరు కేశవ, నరసింహులు, కౌన్సిల్ సభ్యులుగా అబ్దుల్ ఖాదర్, విష్ణు, గురప్ప, రాబియమ్మ, చంద్ర, రవీంద్ర, శీలి చెన్నయ్య, హుస్సేన్ పీరాతో పాటు 17 మంది నూతన మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవ డం జరిగిం దని ఏఐటీయూసీ జిల్లా కార్య దర్శి పిడుగు మస్తాన్ ప్రకటించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడు తూ శక్తి వంచన లేకుండా చేతనైనంత వరకు కార్మికుల కోసం నిరంతరం పనిచేస్తా మని, కార్మికులు ఎల్లవేళలా మాకు సహకారం అందిం చి తోడుగా ఉండాలని వారు కోరారు.

కడప నగర పర్యటనను సీఎం వాయిదా వేసుకోవాలి

నాణ్యతతో కూడిన అభివృద్ధి పనులకు సహకరించండి: సీపీఐ

విశాలాంధ్ర-కడప రూరల్ : వందల కోట్ల రూపాయల ఖర్చుతో కడప నగరంలో జరిగే అభివృద్ధి పనులు వారం, పది రోజుల్లో పూర్తి చేసి సిఎంచే ప్రారంభింపజేయాలని పనుల్లో నాణ్యతకు తిలోద కాలిచ్చి హడావిడిగా అడ్డగోలుగా అన్ని పనులు ఒకేసారి చేస్తుండటం వల్ల నగరవాసులు నరకయాతన పడుతున్న నేపథ్యంలో మరో నెల రోజులు పాటు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కడప నగర పర్యటనను వాయిదా వేసుకోవాలని సిపిఐ కడప నగర కార్యదర్శి యన్ వెంకట శివ విన్నవించారు. ఈ మేరకు ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డికి లేఖ రాస్తున్నట్లు వారు పేర్కొ న్నారు. కడప నగరంలో ఉన్న సర్కిళ్లను ఆధునికరిం చాలని దాదాపు 10 కూడళ్ళ సుందరీకరణ పనులు ఒకేసారి ప్రారంభించడం, నిధుల కొరతతో కొన్ని నెలలుగా జరుగుతున్న మూడు ప్రధాన రహదారుల విస్తరణ అభివృద్ధి పనులు ఇప్పుడు వేగవంతంగా చేస్తుండటం, పనుల్లో బాగా రహదారుల తవ్వకాలు కూడళ్ళ కూల్చివేత పనులతో రాకపోకలకు నగరవాసులు నానా అవస్థలు పడుతున్నారు. పాత కడప వెళ్లే మార్గం మూసేయడంతో స్థానికులు వ్యాపారులు వివిధ పనుల నిమిత్తం వచ్చినవారు రాకపోకలకు ప్రత్యామ్నాయ మార్గాలు వెతుక్కోవలసిన దుర్భర పరిస్థితి. పనుల్లో నాణ్యత లోపిస్తున్నది, సిమెంటు ,కంకర తో కూడిన అన్ని పనులకు క్యూరింగ్ సమస్య, అధికారుల పర్యవేక్షణ లోపం, మురుగు వరద కాలువల నిర్మాణం వంకర టింకరగా హడావుడిగా అభివృద్ధి పనులు చేస్తున్నారు. కడప నగర అభివృద్ధి పనులకు సకాలంలో నిధులు ఇచ్చుంటే ఈ పరిస్థితి ఉండేది కాదన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి క్రిస్మస్ పండుగ పురస్కరించుకొని పులివెందులకు వస్తున్న నేపథ్యంలో పండుగ ముందుగాని, తర్వాత గాని కడప నగరానికి వచ్చే పర్యటన రద్దు చేసుకొని మరో నెల రోజులు పాటు గడువిచ్చి నాణ్యతతో కూడిన అభివృద్ధి పనులు జరిగేటట్లు, పెండింగ్ పనులకు సకాలంలో నిధులు విడుదల చేసేటట్లు తగు కృషి చేయగలరు.

భవన నిర్మాణ కార్మికులకు అండగా ఉంటాం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : భవన నిర్మాణ కార్మికులకు అండగా ఉంటామని భవన నిర్మాణ కార్మిక సంఘం గౌరవాధ్య క్షులు రామలింగారెడ్డి, అధ్యక్షులు ఎల్లారెడ్డి, వెంకటయ్య రాజేంద్రలు అన్నారు. గురువారం స్థానిక వైఎస్ఆర్ ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత నెల భవనం నిర్మాణ కార్మికుడు ముని కుమార్ కూలి పని చేస్తూ ప్రమాదవశాత్తు మరణించడం జరిగిందని, పేర్కొన్నారు. ముని కుమార్ కుటుంబ సభ్యులు అమ్మ ప్రభావతమ్మ, భార్య రమణమ్మలకు కాంట్రాక్టర్ జయరామిరెడ్డి, భవన నిర్మాణ కార్మిక సంఘం లోని 60 మంది మేస్త్రీల సహకారంతో రెండు లక్షల 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించామన్నారు. భవన నిర్మాణ కార్మికులకు ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు వారిని ఆదుకోవడంలో సంఘం సభ్యులు ఎప్పుడూ ముందు ఉంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు, ట్రెజరర్ చెన్నయ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

అక్రమ కేసులు పెడితే సహించం



విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : పుంగనూ రు నియోజ కవర్గం ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి అధికార అండ చూసు కుని పోలీసులు అధికారులు సాధారణ మహిళలు, ప్రజలు, రైతులపై అక్రమ కేసులు పెడితే చూస్తూ ఊరుకో మని బీసీ యువజన పార్టీ రాష్ట్ర సమన్వ య సారధి పి. డేవిడ్ హెచ్చరించారు. రాష్ట్రంలో పోలీసులు పద్ధతి మార్చుకోక పోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని, మహిళలు అనేది చూడకుండా రాత్రి 9 గంటల సమయంలో అరెస్టు చేసి, పోలీసు స్టేషన్ లో నిర్బంధించడం ఏ రాజ్యాంగం లో ఉంది అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల కోసం, మహిళల కోసం, యువత కోసం మా అధినేత రామచంద్ర యాదవ్ నేతృత్వంలో బీసీవై పార్టీ ఎంత వరకైనా పోరాటం చేస్తానని స్పష్టం చేశారు.

నిరవధిక సమ్మెకు జనసేన మద్దతు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అంగన్ వాడిలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలం టూ చేపట్టిన నిరవధిక సమ్మెకు జనసేన పార్టీ నాయకులు కుప్పాల జ్యోతి, పగడాల వెంకటేష్,గంధంశెట్టి దినకర బాబు, కారుమంచి సంయుక్త, వరికూటి నాగ రాజు,కసుపర్తి శంకరయ్య,పగడాల మణి, శ్రీకారం ప్రకాష్,సాయి,సిరియాల శివకు మార్ తదితరులు నిరవధిక సమ్మెకు సం పూర్ణ మద్దతు తెలిపారు.అంగన్ వాడిలకు అండగా నిలబడి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



పరిసరాల పరిశుభ్రతే ప్రాముఖ్యం

ట్రిబుల్ ఐటీ డైరెక్టర్ గుప్తా

విశాలాంధ్ర-వేంపల్లె: పరిసర ప్రాంతాల పరిశుభ్రత తమకు ప్రాముఖ్యమని ట్రిబుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా పేర్కొన్నారు. వేంపల్లి మండలం ఇడుపులపాయ ట్రిబుల్ ఐటీ కళాశాలలో ఇంజినీరింగ్ 4 వ సంవత్సరం చదువుతున్న విద్యార్థులతో జాతీయ సేవా సమితి ప్రోగ్రాం అధికారులు పరిశుభ్రం పచ్చ తోరణం అనే నినాదానికి నాంది పలకారు .ట్రిబుల్ ఐటీ ప్రాంగణంలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి చెత్త చదారాలను ఎప్పటికప్పుడు పరిశుభ్ర పరచారు. అయన మాట్లాడుతూ వారి వారి డిపార్ట్మెంట్లను శుభ్రంగా ఉంచుకోవాలని ఎటువంటి జబ్బుల బారిన పడకుండా ఎవరికి వారే కాపాడుకునే విధంగ కుమారస్వామి గుప్తా తెలియజేశారు . ఇందులో భాగంగా జాతీయ సేవా సమితి విభాగం 4, 12 ,13 ప్రోగ్రాం అధికారులు కోటేశ్వరి, మాజీ పరిపాలనా అధికారులు డాక్టర్ కొండా రెడ్డి, ప్రొఫెసర్ అమరేంద్ర సంద్రలు పాల్గొని విద్యార్థులతో ప్రాంగణాన్ని పరిశుభ్రం చేయించడం ప్రారంభించారు.ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులు సంఘ సేవపై సమాజంపై బాధ్యత ఏర్పరచుకొనడం మంచి నడవడిక తోటి విద్యార్థులతో కలసి పనిని పంచుకోవడం మొదలైనవి విద్యార్థులకు అవగాహన ఏర్పడుతుందని ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ మధుసూధన తెలియజేశారు.

తాళాలు పగులకొట్టిన వారిపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ సీఐటీయూ అనుబంధం అంగన్వాడి సమ్మె మూడవ రోజు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మోకాళ్లపై కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగ అంగన్వాడి నాయకులు అనురాధ, మంజులలు మాట్లాడుతూ సుప్రింకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని, తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్లు ఇవ్వాలని, అంగన్వాడీలను మెయిన్ అంగన్వాడీలోకి చేయాలని, వర్కర్లకు, హెల్పర్లకు ప్రమోషన్ ఇవ్వాలని అన్నారు. అలాగే వంటగ్యాస్, కూరగాయలు ఇతర అనేక ఖర్చులు తమ జీతం నుండే పెడుతున్నారని, తమకు ప్రభుత్వమే వంటగ్యాస్ సరఫరా చేయాలని, సర్వీసులో ఉండి చనిపోయిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని కోరారు. ఎఫ్ఆర్ఎస్ యాప్ రద్దుచేసి, అన్ని యాప్లను కలిపి ఒకే యాప్గా పెట్టాలని, తమకు రావాల్సిన టీఏ, డీఏ బిల్లులు చెల్లించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భాస్కర్, రాణి, చెన్నకృష్ణమ్మలు పాల్గొన్నారు.

వెంకటరమణ సేవలు మరువలేనివి

విశాలాంధ్ర-రాయచోటి రూరల్ : అన్నమయ్య జిల్లా రాయచోటి మండలం మాధవరం గ్రామం చెంచు రెడ్డి గారి పల్లెలో ఉన్న ఎల్లపల్లి కృష్ణమూర్తి తండ్రి వెంకటరమణ దశదిన కార్యక్రమం నందు గురువారం రాయచోటి టిడిపి యువనేత మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకట రమణ చేసిన సేవలు మరువలేనివని ఆయన లేని లోటు చాలా బాధాకరంగా ఉన్నదని రాం ప్రసాద్ రెడ్డి తెలిపారు. అనంతరం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు సలహాలు సూచించారు. ఈ కార్యక్రమంలో వందాలి మాజీ సర్పంచ్ వెంకట్రామిరెడ్డి టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

సజ్జలకు సన్మానం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: కుంటి మల్లారెడ్ల వంశస్థులను ప్రభుత్వం గుర్తించడంతో ప్రభుత్వ ప్రధానకార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డిని కుంటిమల్లారెడ్డి సంఘం జాతీయ అధ్యక్షులు కత్తి వెంకట సుబ్బారెడ్డి, సంఘ సభ్యులు కలిసి సజ్జలను సన్మానించారు.

వేరుశెనగ పంట నమోదు ప్రక్రియ పరిశీలన

విశాలాంధ్ర - లింగాల: లింగాల మండలం పెద్ద కుడాల గ్రామ పొలాల్లో చేపట్టిన వేరుశనగ పంట నమోదు ప్రక్రియను పులివెందుల వ్యవసాయ శాఖ ఏ డి ఏ నరసింహారెడ్డి, వ్యవసాయ అధికారి రమేష్ తో కలిసి గురువారం పరిశీలించారు. అంతకుముందు పెద్ద కుడాలలో ఆర్బికెను సందర్శించారు. ఈ సందర్భంగా రబీ సీజన్లో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలగురించి ఆర్బికె సిబ్బందిని అడిగారు. ఆర్బికె రికార్డులను పరిశీలించి సిబ్బందికి సూచనలిచ్చారు. రబీ సీజన్లో సాగు చేస్తున్న పత్తి పంట కూడా నమోదు చేయాలని ఆయన సిబ్బందికి సూచించారు. అనంతరం నరసింహా రెడ్డి మాట్లాడుతూ వేరుశెనగపంట పూతదశలో ఉన్నందున ఎకరాకు 200 కేజీల జిప్సం 5 సెంటి మీటర్ లోతులో పదేవిదం గా చూసుకోవాలన్నారు.. రబీలో సాగు చేసిన శనగ పంటలో సస్య రక్షణ చర్యలు చేప ట్టాలని తెలిపారు. అలాగే శనగ పంటలో పురుగు ఉధృతి ఉన్నట్లు గుర్తిం చడం జరిగిందన్నారు .దీని నివారణకు ఇమామెక్టిన్ బెంజోయేట్ 0.4 గ్రాములు ం సువ్వాల్యూరాన్ 0.2 ఎమ్ ఎల్ 19:19:19.. 5 గ్రాముల లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని తెలియజేశారు.. కార్యక్రమంలో రైతు భరోసా కేంద్రం సిబ్బంది చంద్రకళ, గ్రామ రైతులు పాల్గొన్నారు.

చర్చల పేరుతో ప్రభుత్వం బెదిరింపులకు దిగితే సహించం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : రాష్ట్ర ప్రభుత్వం చర్చల పేరుతో బెదిరింపులకు దిగితే తగ్గేదెలే అని ఏఐటి యుసి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు తుమ్మల రాధాకృష్ణ, ఏరియా అధ్యక్షులు మాదిరాజు గంగాధర్ ఎలక్ట్రిషియన్ యూనియన్ నాయకులు మురళి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అంగన్ వాడీ కార్యకర్తలు, హెల్పర్స్ నిరవధిక సమ్మె చేపట్టిన మూడవ రోజు గురువారం సమ్మెలో పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.డిమాండ్స్ పరిష్కరించే వరకు నిరవధిక సమ్మె కొనసాగి స్తామని హెచ్చరించారు. అక్రమ కేసులకు బయపడం జైలుకైనా సిద్దమే అన్నారు.పోలీసులను తమ చెప్పుచేతల్లోకి తీసు కుని దౌర్జన్యాలకు, బెదిరింపులకు దిగితే యూనియన్ల సత్తా ఏమిటో చూపిస్తామని హెచ్చరించారు.న్యాయమైన డిమాండ్స్ పరిష్కరించమని అడిగితే యూనియన్ లీడర్లను బెదిరిస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు.బెదిరింపు దోరణి మానుకోవాలని సూచించారు.

ఆదరణ తట్టుకోలేక విమర్శలు

విశాలాంధ్ర-కొండాపురం: వైఎస్ఆర్సీపీ ప్రభుత్వా నికి ప్రజల్లో వస్తున్న ఆదరణ తట్టుకోలేక విమర్శలు చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులను ఉద్దేశించి వైఎస్ఆర్సీపీ నాయకులు విమర్శించారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో వైకాపా మండల కన్వీనర్ జగదీశ్వర్రెడ్డి, జిల్లా ప్రచార కమిటీ కార్యదర్శి అల్లం సత్య విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గండికోట ముంపువాసుల సమస్యలపై తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ భూపేష్రెడ్డి పాదయాత్ర సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి చేసిన ఆరోపణలను పూర్తిగా ఖండించారు. వారు మాట్లాడిన విద్యుత్ సబ్స్టేషన్లలో ఉద్యోగాలు అమ్ముకున్నారన్న మాటల్లో ఎలాంటి వాస్తవాలు లేవని, ఆ మాటలను నిరూపించాలని పేర్కొన్నారు. నీకు చిత్తశుద్ధి ఉంటే కాణిపాకం వినాయకస్వామి ఆలయంలో ప్రమాణం చేయడానికి మా శాసనసభ్యులు సుధీర్రెడ్డి, మండల నాయకుడు చింతా రాజారెడ్డిలు సిద్దంగా ఉన్నారని దమ్మంటే ప్రమాణానికి సిద్ధంగా ఉండాలని సవా ల్ చేశారు. అదే విధంగా తెలుగుదేశం ఇంచార్జ్ చేపట్టిన గండికోట ముంపువాసుల పాద యాత్ర లో ఎలాంటి చిత్తశుద్దిలేదని, ఇన్ని రోజులు ఎక్కడికి వెళ్లారని ప్రశ్నించారు. ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి ఉంది కాబట్టే రూ. 10లక్షల పునరావాస ప్యాకేజి పెంచి ఇవ్వడం జరుగుతుందని, 2వ విడత 14గ్రామాలకు సంబంధిం చిన ప్రక్రియ కూడ పూర్తవుతుందని పరిహారానికి సంబంధించిన 454కోట్ల జీఓ కూడ ఇప్పటికే విడుదల చేయడం జరిగిందని త్వరలోనే పరిహారం కూడ అంద చేస్తామని వారు పేర్కొన్నారు. ప్రజలకు మాపై నమ్మకం ఉంది కాబట్టే గత ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ అంద చేశారని, రాబోయే రోజుల్లో కూడ మళ్లీ వైసీపీ జెండా ఎగురవేయడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రామిరెడ్డిపల్లె సర్పంచ్ సుదర్శన్రెడ్డి, కొండాయ వినోద్రెడ్డి, తిమ్మాపురం శేఖర్, మండల కోఆప్షన్ మెంబర్ మహబుబ్బాషలు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాలలకు మహర్దశ

విశాలాంధ్ర - చెన్నూరు : మండలంలోని 55 అంగన్వాడీ కేంద్రాలకు గాను 34 అంగన్వాడీ కేంద్రాలకు "నాడు నేడు" ఫేజ్-2 కార్యక్రమంలో భాగంగా మరమ్మత్తులకు రూ. 23,31,000/-లు నిధులు మంజూరయ్యా యని మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు చీర్ల సురేష్ యాదవ్ తెలిపారు. చెన్నూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి "నాడు నేడు" ద్వారా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేశారని, ప్రస్తుతం అంగన్వాడీ కేంద్రాలలో సౌకర్యాలను మెరుగుపరిచేందుకు మరమ్మత్తుల కోసం నిధులు మంజూరు చేశారని కొని యాడారు.. మహిళలు మరి యు శిశువుల సంరక్షణ కోసం ఈ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు, మండలంలో అంగ న్వాడీ కేంద్రాల మరమ్మతుల కోసం సుమారు 23 లక్షల రూపాయలు నిధులు మంజూ రయ్యాయని, వెంటనే బ్యాంకు ఖాతాలు ప్రారంభించి పనులు ప్రారంభించాలని ఐసిడిఎస్ అధికారులకు సూచించారు.. ప్రతి గ్రామంలో మదర్స్ కమిటీలు వేయాలని, గ్రామ మదర్స్ కమిటీకి అంగన్వాడీ వర్కర్ చైర్మన్గా ఉంటారని, కమిటీ ఆధ్వర్యం లో పనులు జరుగుతాయని తెలిపారు.. అవినీతికి తావు లేకుండా అంగన్వాడీ కేంద్రాల మరమ్మ త్తులు జరగాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో వైసీపీ యువ నాయకులు పి రఘురామిరెడ్డి, ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగరత్నమ్మ, గుర్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

రూ.5 లక్షల ఆర్థిక సాయం అందజేత

విశాలాంధ్ర-పులివెందుల: పట్టణంలో ఇటీవల విద్యుత్ షాక్ కు గురై మృతి చెందిన పెద్దక్క కుటుంబానికి రూ. 5లక్షలు ఆర్థిక సహాయాన్ని గురువారం అందజేశారు. పట్టణంలో పెద్దక్క చిరు వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తోంది. ఈ క్రమంలో ఇటీవల కాలంలో బంకునకు విద్యుత్ ప్రకారమైన విషయాన్ని గమనించక ముట్టుకుంది. విద్యుదాకానికి గురైన పెద్దక్క అక్కడికక్కడే మృతి చెందింది. కాగా తమన ఆదుకోవాలంటూ కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డికి పెద్ద కుటుంబ సభ్యులు వేడుకున్నారు. ఎందుకు స్పందించిన అవినాష్ రెడ్డి విద్యుత్ శాఖ నుంచి రూ.5 లక్షలు, ఆ తర్వాత వైయస్సార్ బీమా పథకం నుంచి మరో రూ.5 లక్షలు ఇప్పించేందుకు అవినాష్ రెడ్డి కృషి చేశారు. ప్రస్తుతం మంజూరైన రూ. 5లక్షల మొత్తాన్ని గురువారం వైసీపీ మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి చేతుల మీదుగా బాధ్యత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమం లో మునిసిపల్ చైర్మెన్ వరప్రసాద్ గారు, రాష్ట్ర సివిల్ సప్లైస్ డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి, జే సిఎస్ ఇంఛార్జి పార్నపల్లి కిషోర్,వైఎస్సార్సీపీ నాయకులు గూడూరు గురు ప్రసాద్,బాబయ్య, కౌన్సిలర్ షాహిద పాల్గొన్నారు.

అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

విశాలాంధ్ర-సుండుపల్లె : అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని మూడవరోజు సుండుపల్లె పట్టణ కేంద్రంలో జరుగుతున్న నిరవధిక సమ్మె కి సంఘీభావంగా.. తెలుగుదేశం పార్టీ మాజీ జిల్లా పరిషత్ వైస్ సుగువాసి సుబ్రహ్మణ్యం, జనసేన నాయకులు ముకరం చంద్ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో.. భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు భూక్య విశ్వనాథ నాయక్, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా కన్వీనర్ కామ్రేడ్ నాగేశ్వరి, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కల్లేరెడ్డప్ప, జనసేన నాయకురాలు రెడ్డి రాణి, తెలుగుదేశం నాయకులు వెంకటేష్ నాయుడు, దామోదర్ నాయుడు, ఆనంద్ నాయక్, చంద్రమౌళి, రామచంద్ర, రమణ, ఏఐటీయూసీ కార్మికులు పాల్గొన్నారు.

జగన్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

విశాలాంధ్ర-రాయచోటి: పాదయాత్రలో సీఎం జగన్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఇంటర్మీడియట్ అతిధి ఉపాధ్యాయుల సంఘం నాయకుడు ప్రెసిడెంట్ జాఫర్, వైస్ ప్రెసిడెంట్ అహమ్మద్ అలీ డిమాండ్ చేశారు. గురువారం రాయచోటి పట్టణ కేంద్రంలో వారు మీడియాతో మాట్లాడుతూ పాత బకాయి వేతనాలు వెంటనే మంజూరు చేయాలన్నారు. అతిథి అధ్యాపకులు అందరిని కాంట్రాక్టు పద్ధతి లోకి విలీనం చేయాలన్నారు. కార్యక్రమం లో గెస్ట్ అధ్యాపకులు పాల్గొన్నారు.

ఉచిత ఆయుర్వేద అవగాహన సదస్సు

విశాలాంధ్ర-పీలేరు:షీ సంస్థ పీలేరు, సురక్ష అకాడమీ విజయవాడ ఆధ్వర్యంలో పీలేరులోని పాలసీతలీకరణ కేంద్రంలో ఆయుర్వేదంపై ఉచిత అవగాహన సదస్సు నిర్వహించబడుతుందని షీ సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ పి.వి.ఎస్. లక్ష్మితెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాటలాడుతు తమ వద్దకు వచ్చే యోగా స్టూడెంట్స్ అధిక మొత్తంలో మోకాళ్ల నొప్పులతో బాధపడుతున్నారని గమనించిన షీ సంస్తవారు ప్రత్యేకంగా విజయవాడ నుండి ఆయుర్వేద శాస్త్రంలో 40 సంవత్సరాల అనుభవం కలిగిన నిపుణులను పిలిపించి మోకాళ్ళ నొప్పులతో బాధపడుతున్న వారికి పరీక్షలు చేయించి మోకాళ్ల నొప్పులకు ఆయుర్వేదంలో ఉన్నటువంటి సరియైన ట్రీట్మెంట్ ఆపరేషన్ అవసరం లేనటువంటి విధానాన్ని గురించి తెలియచేసి అవగాహన కల్పిస్తారని అన్నారు.ప్రస్తుతం ప్రపంచం అంతా ఆయుర్వేదం వైపు చూస్తోంది.కారోనా కాలం నుండి కషాయాలు,ఇమ్యూనిటి పెంచే లెహ్యాలు, రసాయనాలు, పంచ కర్మ చికిత్సలు ప్రాధాన్యత పెరిగింది.అలనాటి అయిదు వేల సంవత్సములు నాటి ఆయుర్వేద వైద్యము నేటికీ కొత్త వ్యాధులకు కూడా చక్కని శాస్త్రీయ వైద్యము అందిస్తుంది...ఈ నేపథ్యం లో గత 40 సంవత్సరాలు గా పినీర్స్ పంచకర్మగా పేరు గాంచిన సురక్ష సీనియర్,కొండ మాణిక్య శ్వరరావు, కొండ పూర్ణ రాజేశ్వరి నేతృత్వం లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్నమెంట్ ఆధ్వర్యంలో సహకారంతో పంచ కర్మ తెరపిస్ట్, బ్యూటీషియన్,డైటి షియన్,యోగా టీచర్ ట్రైనింగ్ కోర్సెస్ కు గవర్నమెంట్ ఉద్యోగాలు,ఇతర దేశాలలో ఉపాధి అవకాశాలు గల వివిధ వృత్తి విద్యాకోర్సులు, ట్రైనింగ్ సురక్ష అకాడమీ సంస్థ ఇప్పటికే కొన్ని వేల మంది కి ఉపాధి కలిపించారు.అనేక మంది ఆయుర్వేద వైద్యులు కూడా ఈ కోర్సు లు చేసి ఉజ్వల భవిష్యత్‌లో ఉన్నారు.ఆయా కోర్సు లు వివరాలు న మన పీలేరులో అందరికి కోసం సురక్ష సీనియర్ వైద్యులు నాడీ వైద్య నిపుణులు పీలేరు లో మనందరి అభ్యర్థన ,అభ్యున్నతి కోసం అవేర్నెస్ లెక్చరర్స్ ఏర్పాటు చేశాం.కావున పీలేరు యువతీ యువకులు ఎక్కువ మంది ఈ సదవకాశం వినియోగించుకుని ఆరోగ్య కర వైద్య వృత్తిలో ఆరోగ్యం , ఆనందంగా జీవించాలని కోరారు.

ఎంపీ ఎమ్మెల్యే సహకారాలతో బోరు ఇంటింటికి కుళాయి

విశాలాంధ్ర-కలికిరి:కలికిరి మండలం పతేగడ పంచాయతీ కుక్కలోడ్డు రాజంపేట పార్లమెంట్ సభ్యులు వెంకట మిథున్ రెడ్డి, పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రా రెడ్డి చొరవతో కొత్త తాగునీటి బోరు ప్రతి ఇంటికి కులాయి కనెక్షన్ ఇవ్వడం జరిగింది. పీలేరు నియోజకవర్గ సోషల్ మీడియా కో కన్వీనర్ యుగంధర్ మాట్లాడుతూ తమ ఊరిలో ఎంపీ , ఎమ్మెల్యే వారి వంతు సహాయ సహకారాలు అందించడం చాలా ఆనందంగా ఉంది అన్నారు ఈ కార్యక్రమంలో వైయస్ వైయస్ఆర్సీపీ నాయకులు శివయ్య. వెంకటరమణ. ఎర్రయ్య. మురళి. రాజ.గణేష్. వెంకటేష్. తదితరులు పాల్గొన్నారు.

మీట్స్ విద్యార్థులు ఆన్లైన్ పరీక్షలు టాపర్లు

విశాలాంధ్ర-మదనపల్లి : మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ కళాశాలలో 45 మంది అధ్యాపకులు జాతీయ స్థాయి లో జరిగిన యెన్.పీ.టి.ఈ.ఎల్ ఆన్లైన్ పరీక్షలలో టాపర్లుగా నిలిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. జూలై నుండి డిసెంబర్ 2023 సెషన్‌కు సంబంధించిన యెన్.పీ.టి.ఈ.ఎల్ మరియు స్వయం సంయుక్తముగా నిర్వహించిన ఈ ఆన్లైన్ పరీక్షలలో జాతీయ స్థాయిలో 80% పైగా మార్కులతో టాపర్లు గా నిలిచినట్లు ఆయన అన్నారు. ప్రతిభ ను కనపరిచిన అధ్యాపకులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ కళాశాల కరెస్పాండంట్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, అధ్యా పకులు, విద్యార్థులు అభినందనలు తెలియజేసారు.

ఉల్లిగడ్డకు, ఉర్లగడ్డకు తేడా తెలియని సీఎం :రాందాస్ చౌదరి

విశాలాంధ్ర-మదనపల్లి :ఉల్లిగడ్డకు, ఉర్లగడ్డకు తేడా తెలియని సీఎం జగన్ కు అంగన్వాడీల సమస్యలేమి తెలుస్తాయంటూ జనసేన రాయలసీమ కో-కన్వీనర్ గంగారపు రామదాస్ చౌదరి ఎద్దేవా చేశారు. న్యాయమైన డిమాండ్ల సాధనలో భాగంగా ఐసీడీఎస్ కార్యాలయ ఆవరణలో అంగన్వాడీలు నిరవధిక సమ్మెలోకి దిగారు. గురువారం జనసేన పార్టీ రాయలసీమ కో కన్వీనర్ గంగారపు రామదాస్ చౌదరి ఆధ్వర్యంలో జనసేన పార్టీ నాయకులు సమ్మెలో పాల్గొని సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా రామదాస్ చౌదరి మాట్లాడుతూ అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లు న్యాయంగానే ఉన్నాయన్నారు. వీటిని పరిష్కరించడంలో సీఎం జగన్ పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. ఉల్లిగడ్డకు, ఉర్లగడ్డకు తేడా తెలియని సీఎంకు ప్రజల బాధలు, ఉద్యోగుల సమస్యలెలా తెలుస్తాయంటూ విమర్శించారు. అందరినీ మోసం చేసిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయన్నారు. తగిన బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని వివరించారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో సంకీర్ణ ప్రభుత్వాన్ని తీసుకొస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జంగల శివరాం రాయల్ ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాల శివరాం, టౌన్ ప్రెసిడెంట్ నాయని జగదీష్, రూరల్ అధ్యక్షులు గ్రానైట్ బాబు, రామసముద్రం మండల ఉపాధ్యక్షులు గడ్డం లక్ష్మిపతి,చంద్రశేఖర, జంగాల గౌతమ్, నవాజ్,పవన్ శంకర, కుమార్, లవన్న, ఐటీ విభాగం లక్ష్మి నారాయణ, జనార్దన్, నరేష్, ఆదినారాయణ , సీఐటీయూ నాయకుడు ప్రభాకర్ రెడ్డి, అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్, పాల్గొన్నారు.

ముస్లింలకు అధిక ప్రాధాన్యత వైసీపీతోనే సాధ్యం

విశాలాంధ్ర-పీలేరు:రాష్ట్రంలోని ముస్లింలకు అధిక ప్రాధాన్యత వైఎస్ఆర్సిపి తోనే సాధ్యమైందని పంచాయత్ రాజ్ జిల్లా అధ్యక్షులు, జిల్లా అభివృద్ధి మండలి సలహా సభ్యులు హబీబ్ బాషా పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన పీలేరు నియోజకవర్గం గుర్రంకొండ మండలం మర్రిపాడులో ప్రత్యేకంగా పాల్గొన్నారు. ముస్లిం సోదరులు ఆయనను ప్రత్యేకంగా ఆహ్వానించి ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్పటి ఉమ్మడి రాష్ట్రంలో ప్రస్తుత ఆంధ్రప్రదేశ్లో ఎన్నో ప్రభుత్వాలు మారినా ముస్లింలకు అధిక ప్రాధ్యానత లేదని ఒక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమైందని అన్ని స్థానాల లోనూ ముస్లింలకు సముచిత స్థానం కల్పించిన సీఎం జగన్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని హబీబ్ భాషా తెలిపారు. అలాగే తమ రాజకీయ గురువులైన రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, యువ ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి,పీలేరు శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డి లు ముస్లింలకు వార్డు సభ్యులు, సర్పంచులు, కోఆప్షన్ సభ్యులు నామి నేటెడ్ పదవులు, జడ్పిటిసిలు, ఎంపీపీలు ఇలా ఎన్నో అత్యధిక ఉన్నత స్థానమైన పదవులను కేటాయిం చారని తెలిపారు. అలాగే పీలేరు శాసనసభ్యులు చింతల రామచంద్ర రెడ్డి ని కలసి సమస్య లను వివరించారు.

అంగన్వాడి వర్కర్లకు రెడ్డి సాహెబ్ మద్దతు

విశాలాంధ్ర-మదనపల్లి :అంగన్వాడీ వర్కర్స్ మద్దతు తెలిపిన మదనపల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ రెడ్డి సాహెబ్ నిరవధిక సమ్మె లో పాల్గొని సంఘీభావం తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతు రాష్ట్రవ్యాప్తంగా అనేక సంవత్సరాల నుంచి చిన్న పిల్లలకు అంకితభవంతో సేవ చేస్తూ ప్రభుత్వానికి అనేక రకాలుగా సేవలందిస్తున్న అంగన్వాడి వర్కర్ల న్యాయమైన పోరాటం ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరారు ఈ కార్యక్రమంలో సురేంద్ర రెడ్డి, పాలేటి, మహబూబ్ పీర్, శరత్ కుమార్ రెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన మండల స్థాయి వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర-గుర్రంకొండ :దురాలవాట్లు దుష్పరిణామాలు నివారణ విద్యార్థుల పాత్ర అను అంశంపై గురువారం పలు పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి వ్యాసరచన పోటీలకు అన్ని ఉన్నత పాఠశాలల నుండి విశేష స్పందన రావడం 9వ తరగతి మరియు 10వ తరగతి విద్యార్థులలో 9వ తరగతిలో మండల స్థాయిలో 56 మంది విద్యార్థులు అదేవిధంగా పదవ తరగతిలో మండల స్థాయిలో నూరు మంది విద్యార్థులు వ్యాసరచన పోటీలలో పాల్గొన్నారు. ఎంతో ఆసక్తితో పాల్గొన్న 156 మంది విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.వీరందరికీ పార్టిసిపేషన్ సర్టిఫికెట్స్ తోపాటు మండల స్థాయిలో మొదటి మూడు ర్యాంకులు సాధించిన వారికి మరికొన్ని కన్సోలేషన్ బహుమతులు కూడా ఇవ్వడం జరుగుతుంది. మండల స్థాయిలో నిర్వహిస్తామనికార్యక్రమా నిర్వాహకులు ఐలా ఈశ్వరయ్య తెలియపరిచారు.

వైసీపి యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా సాహిత్ రెడ్డి

విశాలాంధ్ర-పీలేరు:వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పీలేరు నియోజకవర్గ కె.వి పల్లి మండలం నూతన కాలువకు చెందిన యువ పారి శ్రామిక వేత్త తప్పేట సాహిత్ రెడ్డిని నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది.ఇదివరకు పార్టీ యువజన విభాగంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన సాహిత్ రెడ్డి సేవలను గుర్తించి ఉపాధ్యక్ష పదవిని ఆ పార్టీ కేటాయించింది. ఈ సందర్భంగా తప్పేట సాహిత్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యక్ష పదవికి నియామకానికి సహాయపడ్డ రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,యువ ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిలకు ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. రానున్న ఎన్నికలలో వైఎస్ఆర్సిపి పార్టీ బలోపేతంతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తమ ప్రచాంస్త్రాన్ని విస్తృతంగా చేసి వైయస్సార్సీపి పార్టీ మరో సారీ అధికారంలోకి వచ్చేందుకు తమ వంతు కృషి చేస్తామని తప్పేట సాహిత్ రెడ్డి పేర్కొన్నారు.

కోటపల్లి బాలికోన్నత పాఠశాలలో నీటీ సౌకర్యం కల్పించిన సర్పంచ్

విశాలాంధ్ర-పీలేరు:కోటపల్లి బాలిక ఉన్నత పాఠశాలలో నీటి సౌకర్యాన్ని సర్పంచ్ షేక్ జీనత్ షఫీ కల్పించారు. కోటపల్లి బాలిక ఉన్నత పాఠశాలలో నీటి సమస్య ఎక్కువగా ఉందని బాలికలు ఇబ్బంది పడుతున్నారని ప్రధాన ఉపాధ్యాయురాలు సర్పంచ్ షేక్ జినత్ షఫీ దృష్టికి తీసుకొచ్చారు.సర్పంచ్ షేక్ జీనత్ షఫీ వెంటనే స్పందించి కొత్త మోటర్ తెప్పించి బాలిక ఉన్నత పాఠశాలలో బాలికలకు ఉపాధ్యాయులకు నీటి సౌకర్యం కల్పించారు. వెంటనే స్పందించి నీటి సమస్యను పరిష్కరించినందుకు ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు మన సర్పంచ్ షేక్ జీనత్ షఫీ కృతజ్ఞతలు తెలిపారు.

అంగన్వాడీల దీక్షకు టీడీపీ నేతల మద్దతు

విశాలాంధ్ర-మదనపల్లి :రాజంపేట పార్లమెంటరీ తెలుగు దేశం పార్టీ అధికార ప్రతినిధి ఆర్జే వెంకటేష్, రాష్ట్ర రైతులు కార్యనిర్వాహక కార్యదర్శి రాటకొండ మధుబాబు ఈ సందర్భంగా ఆర్జే వెంకటేష్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అంగన్వాడీలకి అనేక తప్పుడు వాగ్దానాలు ఇచ్చి అధికా రంలోకి రాగానే వాటిని అమలుపరచకుండా మోసం చేశాడని గతంలో టీచర్లకు ఇదే మాదిరిగా ఉత్తుత్తి హామీలు ఇచ్చి అధికారంలోకి రాగానే వారిని మోసగిం చాడన్నారు. వారు ఉద్యమాలకు శ్రీకారం చుడితే పోలీసులను అడ్డుపెట్టుకొని వారి మీద నిర్ధాక్షణంగా కేసులు పెట్టి వేధింపులకు గురి చేశాడన్నారు.ఒకరకంగా ఇది శ్రమ దోపిడీ అని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు మేష రామకృష్ణ మాజీ సర్పంచ్ భాస్కర్ రావుల మహేష్ రెడ్డి గండికోట గణేష్ విద్యాసాగర్ తదితరులు ఉన్నారు.

బెదిరించడం కాదు-సమస్యలుపరిష్కరించండి

పీలేరు ఐసిడిఎస్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీల ధర్నా

విశాలాంధ్ర-పీలేరు:రాష్ట్ర వ్యాపితంగా అంగన్వాడీలకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చెప్పిన హామీ మేరకు తెలంగాణ ప్రభుత్వం కన్నా అదనంగా వెయ్యి రూపాయలు పెంచుతామన్న ముఖ్యమంత్రి హామీ నీటి మీద వ్రాతలుగా మిగిలిందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు వెంకట్రామయ్య, సీపీఐ పీలేరు నియోజకవర్గ కార్యదర్శి టి.ఎల్ వెంకటేష్ అన్నారుమూడవ అంగన్వాడీల సమ్మె సందర్భంగా గురువారం పీలేరు అంగన్వాడీ ప్రాజెక్టు కార్యాలయం వద్ద ఏఐటీయూసీ, సిఐటియు అంగన్వాడీ సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాల్సింది పోయి అంగన్వాడీలపై బెదిరింపు చర్యలకు పూనుకోవడం దుర్మార్గం అన్నారు.దాదాపు అంగన్వాడీలు లక్షమంది పైగా అంగన్వాడీలు సెంటర్లుకు తాళాలు వేసి రోడ్లమీదకు రావడానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కారణం అన్నారు.అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కనీస వేతనం 26వేలు ఇవ్వాలని,2022 లో సుప్రీంకోర్టు అంగన్వాడీలకు గ్రాట్యుటీ అమలు చేయాలని డిమాండ్ చేశారు.గత 48 సంవత్సరాలుగా గర్భిణీలకు, బాలింతలకు చిన్నపిల్లలకు అనేక సేవలందిస్తున్న కనీసం ఉద్యోగ భద్రత లేదని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచడంలేదన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ 5 లక్షలు ఇవ్వాలని,వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని, మినీ సెంటర్లను మెయిల్ సెంటర్లుగా మార్చాలన్నారు.ఎఫ్ ఆర్ ఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు ఈ రోజు సమ్మెకు తెలుగు దేశం పార్టీ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, రాంమూర్తి, అమర్నాథ్ రెడ్డి, సురేంద్ర మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు రూప, సుహాసిని,సరళ, రెడ్డమ్మ,శారధ, యల్లమ్మ, ఆదిలక్ష్మి, నాగరత్న శోభా, తదితరులు పాల్గొన్నారు.

బాధితులను ఆదుకోవడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం

కలెక్టరేట్ ఎదుట సీపీఐ ధర్నా

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లాలో కరువు, మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో అన్నమయ్య జిల్లా రైతాంగం వ్యవసాయ కూలీలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వారిని ఆదుకోవడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని గురువారం భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాష్ట్ర సమితి పిలుపుమేరకు అన్నమయ్య జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ధర్నా సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మిచౌంగ్ తుఫాన్ వలన కోడూరు రాజంపేట నియోజకవర్గంలో ఉద్యాన పంటలు పూర్తిస్థాయిలో దెబ్బతిన్నాయని అధికార పార్టీ నాయకత్వం అధికారులు దెబ్బతిన్న పంటలు చూడడం ఫోటోలకు ఫోజులు ఇవ్వడం తప్ప ఇంతవరకు రైతాంగానికి ఒరిగింది ఏమీ లేదని, కేంద్ర కరువు బృందం జిల్లాకి వస్తే కనీసం నష్టపోయిన రైతాంగానికి చూపించకుండా ఆర్.బి.కె సెంటర్లకే పరిమితమై తూతూ మంత్రంగా కరువు పర్యటన చేయడం సిగ్గుచేటని కనీసం పశువులకు తాగడానికి నీళ్లు లేక అల్లాడిపోతూ ఉంటే గ్రామాలలో నీటిమట్టం అడుగంటిపోయి వెయ్యి అడుగుల బోర్లకు కూడా నీరు అందక పోవడం అధికార పార్టీకి అధికార యంత్రాంగానికి ఆ పరిస్థితులు కనిపించకపోవడం చాలా దారుణమని వారన్నారు. అన్ని పంటలకు పంటల భీమా వర్తింప చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని మరియు అన్నమయ్య జిల్లాలో 30 మండలాలు ఉంటే కేవలం 18 మండలాలనే కరువు మండలాలుగా ప్రకటించడం చాలా దారుణమని జిల్లా వ్యాప్తంగా కరువు విలయతాండవం చేస్తా ఉంటే కరువు కనపడలేదా అధికార పార్టీ నాయకత్వానికి అని వారు అన్నారు. వీటితోపాటు కరువు మండలాలుగా ప్రకటించిన వాటిలో విద్యార్థులకు అన్ని రకాల ఫీజులు రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. మిచౌంగ్ తుఫాన్ ,కరువు నివారణ చర్యలను చేపట్టి వలసలను నివారించాలని వారు డిమాండ్ చేశారు. ఈ క్రాఫ్ కు సంబంధం లేకుండా ప్రతి రైతాంగానికి నష్టపరిహారం అందించాలని కరువు ఎందుకు వచ్చిందంటే ప్రతిపక్షాల పై తోసేయడం రాష్ట్ర ప్రభుత్వానికి చేతకానితనానికి నిదర్శనమని కరువు, తుఫాన్ బాధితులు ఆదుకోకపోతే రానున్న రోజుల మరింత పోరాటం నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ అన్నమయ్య జిల్లా సహాయ కార్యదర్శి పి మహేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు చెన్న కృష్ణ ,బీఎస్పీ నాయకులు యుగంధర్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తోపు కృష్ణప్ప, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాల్ల శ్రీనివాసులు, రైతు సంఘం జిల్లా జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమల రంగారెడ్డి, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి సుధీర్, మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సుమిత్రమ్మ, సుబ్బమ్మ ,అరుణమ్మ, సన ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు, సిపిఐ నాయకులు వెంకటేష్, పుల్లయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వినయ్, ఓబులేష్, బాలసుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

కొట్టుకు పోయిన రహదారికి మరమ్మతులు చేపట్టాలి

విశాలాంధ్ర – రైల్వేకోడూరు : మండలంలో కురిసిన భారీ వర్షాలకు కోడూరు రెడ్డివారిపల్లి అప్రోచ్ రోడ్డు కొట్టుకు పోయింది,ఇంత వరకు రోడ్డు గురించి అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రజల ఇబ్బందులను గుర్తించిన జనసేనపార్టీ సీనియర్ నాయకులు గంధంశెట్టి దినకర బాబు అధ్వర్యంలో గురువారం కొట్టుకు పోయిన అప్రోచ్ రోడ్డు వద్ద ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా దినకర బాబు మాట్లాడుతూ అప్రోచ్ రోడ్డు కొట్టుకు పోవడం తో 14 గ్రామాల ప్రజలు విద్యార్థులు తీవ్ర ఇబ్బందు లు ఎదుర్కొంటున్నారన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అప్రోచ్ రోడ్డు సౌకర్యం కల్పించి ప్రజల ఇబ్బందులను తొలగించా లని కోరా రు. జనసేన పార్టీ కార్యకర్తలు వరికూటి నాగరాజు, శ్రీకారం ప్రకాష్, కనుపర్తి శంకరయ్య, మాదం సుబ్రమణ్యం, నల్లంశెట్టి కిషోర్, శ్రీకారం సాయి, శంకర్, కైలసాని శ్రీనివాసులు తదితరులు జనసేన జెండాలు పట్టుకుని ధర్నాలో పాల్గొని తీవ్ర నిరసన తెలిపారు.

అంగన్‌వాడీలను నమ్మించి మోసం చేసిన సీఎం

విశాలాంధ్ర – కమలాపురం : స్థానిక రైల్వే గేట్ సమీపంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు మాట్లాడుతూ అంగన్ వాడి టీచర్లను, ఆయాలను నమ్మించి మోసం చేసిన సీఎం జగన్ మోహన్ రెడ్డి అని తెలుగుదేశంపార్టీ కడప జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఖాదర్ బాషా పేర్కొన్నారు. 2019 ఎన్నికలకు ముందు పాదయాత్ర చేస్తూ మీకు నేను వున్నా అంటు పక్క రాష్ట్రాలతో పోలుచుకుంటే అన్ని విధాలుగా మీకు జీతభత్యాలు పెంచుతామని హామీ ఇచ్చి, నాలుగున్నర సవంత్సరాలు గడుస్తున్నా కూడా ఇచ్చిన హామీలు నెరవేర్చకపోక, శాంతియుతంగా దీక్షలు చేస్తుంటే సచివాలయ ఇతర సిబ్బందిని ఉపయోగించి అంగన్వాడీ స్కూల్ యొక్క తాళాలు పగలకొట్టినడుపుతామని చెప్పడం ఆంధ్ర రాష్ట్ర చరిత్రలో ఏ ముఖ్యమంత్రి కూడా చెయ్యలేదు అని, అంగన్వాడీ టీచర్లకు , ఆయాలకు న్యాయం చెయ్యలేని ముఖ్యమంత్రి 5 కోట్ల ఆంధ్రుల జీవితాలను ఏ విదంగా ఉద్ధరిస్తాడని ప్రశ్నించారు. ఈ కార్యక్రమములో బిసి ఉపాధ్యక్షులు శంకర్ యాదవ్, కాపు నాయకుడు దాది రామయ్య, నియోజకవర్గం ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు అధ్యక్షుడు మెరిన్ ప్రసాద్ కొండారెడ్డి పాల్గొన్నారు.

వినియోగదారుల వ్యవహారాల నివేదిక అందచేత

విశాలాంధ్ర–రాయచోటి: ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా గత నెల రోజులుగా వినియోగదారుల రక్షణ చట్టం పై విద్యార్థులకు అవగాహనా కార్యక్రమాలు చేపట్టి గురువారం కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ ఫర్హాన్ అహమ్మద్, డియెస్ఓ రగునాద్ గారికి నివేదిక ఫైల్ అందచేయడం జరిగింది.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సివిల్ సప్లై కమిషనర్ మరియు వినియోగదారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కుదారి తిరుపాలు గారి ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లాలోని కొన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, హైస్కూలు విద్యార్థులకు అవగాహన కార్యక్రమాల నివేదికను కన్స్యూమర్ కమిటీ సభ్యులు దర్బార్, అడ్వకేట్ రవిశంకర్, వీఆర్డీఎస్ సురేంద్రరెడ్డి అందచేయడం జరిగింది.

భూ హక్కుల చట్టం కాదది భూకబ్జాల చట్టం!

విశాలాంధ్ర–లక్కిరెడ్డిపల్లె : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన భూ హక్కుల చట్టం భూకబ్జాదారులు చట్టబద్ధంగా పేదల భూములను కబ్జాలు చేసుకోవడానికి ఉపయోగపడుతుంది తప్ప సామాన్యులకు ఎటువంటి ఉపయోగం లేదని లక్కిరెడ్డిపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షు లు ఎం ఎల్ రామచంద్రారెడ్డి కార్యదర్శి చెన్న కృష్ణయ్య అన్నారు. భారత న్యాయవాదుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గురువారం ఉదయం 11 గంటలకు కడప అన్నమయ్య జిల్లాల వర్కింగ్ ప్రెసిడెంట్ టి.ఈశ్వర్ నేతృత్వంలో లక్కిరెడ్డిపల్లి జూనియర్ సివిల్ జడ్జి కోర్టు మెయిన్ గేటు వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. జీవో నెంబర్ 512 రద్దు చేయాలని, ప్రజల ఆస్తులకు భద్రత లేని భూ హక్కుల చట్టాన్ని రద్దు చేయాలని కోర్టులను అవమానించే ఆక్ట్ 27/23 నీ అమలు చేయడం ఆపాలని న్యాయవ్యవస్థ ను అదుపు ఆజ్ఞల్లో పెట్టుకునే విధంగా తయారుచేసిన ఈ భూ హక్కుల చట్టాన్ని తక్షణం రద్దు చేయాలని న్యాయవాదులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎంఎల్ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ఆస్తుల వివాదాలపై హక్కును నిర్ణయించే అధికారం రెవెన్యూ అధికారులకు ఇవ్వడం సరైన పద్ధతి కాదని ఇది రాజ్యాంగ విరుద్ధమైన చర్యని ఆయన అన్నారు రెవెన్యూ అధికారులకు ఆస్తులు వివాదాల హక్కును నిర్ణయించే అధికారం లేదని గతం లో అనేక రకాలుగా సుప్రీంకోర్టు చెప్పిందని మన రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి చట్టాన్ని తీసుకురావడం ప్రతి ఒక్కరు వ్యతిరేకం చాలని ఆయన అన్నారు. సీనియర్ న్యాయవాది చెన్న కృష్ణయ్య మాట్లాడుతూ బ్రిటీష్ కాలం నుంచి కూడా రెవెన్యూ కోర్టులు ఇచ్చే తీర్పులను న్యాయవ్యవస్థ గౌరవిస్తూనే ఉందని అయితే ప్రస్తుతం న్యాయవ్యవస్థ ను అగౌరవపరిచే విధంగా భూ హక్కుల చట్టం ఉందని ఎటువంటి పరిస్థితుల్లో ఈ చట్టాన్ని అమలు చేయడానికి వీలు లేదని అన్నారు. ఏజీపీ బాలాజీ రెడ్డి మాట్లాడుతూ ఈ చట్టం అమలులోనికి వస్తే ప్రజల మధ్య వివాదాలు పెరిగి ఒకరిని ఒకరు చంపుకునే పరిస్థితి వస్తుందని ఈ పరిస్థితి రాకుండా మనందరం కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పౌర హక్కుల సంఘం న్యాయవాది రవిశంకర్, టీవీ రమణ, వి. రాజ్ కుమార్ సుబ్బరాయుడు కక్షిదారులు రెడ్డి శివశంకర్ వెంకటస్వామి పాల్గొన్నారు

ఘనంగా ఆప్కాస్ గ్రీవెన్స్ మీటింగ్

విశాలాంధ్ర–పోరుమామిళ్ల : విజయనగరంలో జడ్పీ ఆఫీస్ నందు ఆప్కాస్ స్టేట్ బోర్డు గ్రీవెన్స్ మీటింగ్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి భాస్కర్ రెడ్డిలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ 2019లో సీఎం ఇచ్చిన హామీలు ప్రకారం 2020లో సంస్థను ఏర్పాటు చేసి నిరుద్యోగులకు వెన్నదున్నుగా నిలిచారు. ఉద్యోగస్తులు ఈసీఐ హెల్త్ కార్డులను సద్వినియోగం చేసుకోమని కోరారు. అంతేకాకుండా ఎవరైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొని రావాలని వాటి పరిష్కారం దిశగా సీఎంకి తెలియజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తిని మున్సిపల్ కమిషనర్ ఘనంగా శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ రాజేష్ ,ఆనంద్ ,ఆప్కాస్ ఏజీఎం నాగప్రసాద్ పాల్గొన్నారు.

ఒంటిమిట్టకు చేరిన బాలరాముడి విజయయాత్ర

విశాలాంధ్ర– ఒంటిమిట్ట : తిరుమల తిరుపతి నుండి అయోధ్యకు దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ మరియు బాబా పిక్చర్ వారి సంయుక్త నిర్వహణలో నిర్వహించిన పాద యాత్ర గురువారం ఒంటిమిట్టకు చేరుకుంది. వారు ఏకశిలపై వెలసిన సీతారామ లక్ష్మణ మూర్తులను దర్శించుకున్నారు. ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాల్, బిజెపి నేత బాలరాజు శివరాజు గోశాల ట్రస్ట్ చైర్మన్ దశరధ రాముడు, రాజంపేట పార్లమెంటరీ బిజెపి నాయకుడు తోట నాగేష్ పాల్గొన్నారు.

సురక్ష బీమా యోజన పథకం ఒక వరం లాంటిది

విశాలాంధ్ర-రామాపురం : సురక్ష బీమా యోజన పథకం అకౌంట్ దారులకు ఒక వరం లాంటిదని రామాపురం ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ కడియాల మంజుల అన్నారు ఆమె బుధవారం ఇటీవల ప్రమాదవశాత్తు మరణించిన గంప శ్రీనివాసులు కుటుంబానికి రెండు లక్షల రూపాయలు ప్రమాద బీమా చెక్కును అందజేశారు నల్లగుట్టపల్లి గ్రామం బీసీ కాలనీకి చెందిన గంప శ్రీనివాసులు మరణించడంతో అతను ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకులో అకౌంట్ కలిగి సురక్ష బీమా యోజన కింద 20 జమ చేయడం జరిగిందని దీవలన శ్రీనివాసులు కుటుంబానికి నాలుగు లక్షల రూపా యల ప్రమాద బీమా మంజూరు అయిందని అందులో రెండు లక్షల రూపాయలు మొదటి విడతగా ప్రస్తుతం రెండు లక్షలు మొత్తం బుధవారం గంప రెడ్డమ్మకు అందజేయడం జరిగిందని మేనేజర్ మంజుల తెలిపారు. గంప శ్రీనివాసులు బ్యాంకులో చెల్లించిన 20 రూపాయల నగదు తోనే తన కుటుంబం కొంతవరకు 4 లక్షల బీమా సొమ్ముతో నిలదొక్కుకోగలిగిందని ఆమె తెలిపారు బ్యాంక్ అకౌంట్ కలిగిన ప్రతి వ్యక్తి తమ స్తోమతను బట్టి ప్రధానమంత్రి జీవన జ్యోతి పథకం ద్వారా సంవత్సరానికి 436 రూపాయలు జమ చేసి సాధారణ మరియు ప్రమాద బీమా లను పొందవచ్చని ఆమె తెలిపారు అంతేకాకుండా బ్యాంకులో ఫ్యామిలీ హెల్త్ కేర్ పథకాలు కూడా ఉన్నాయని ఈ పథకం ద్వారా కుటుంబంలో ఎవరికి అనారోగ్యం కలిగిన నిర్ణీత కార్పొరేట్ హాస్పిటల్లో చికిత్స పొందేందుకు వీలుంటుందని ఆమె తెలిపారు అకౌంట్ కలిగిన ప్రతి ఒక్కరూ ప్రమాద మరియు సాధారణ భీమాలను ఎంచు కొని వాటికి తగు ప్రీమియం సకాలంలో చెల్లించి తన విలువైనటువంటి జీవితాలకు రక్షణ కల్పించుకోవాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

ఇన్సాఫ్ వినతి

విశాలాంధ్ర–ప్రొద్దుటూరు: అంతర్జాతీయ అవినీతి నిరోధక వారోత్సవాల సందర్భంగా గురువారం ఇన్సాఫ్ ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు మండలం ఎంపీడీఓ కార్యాలయంలో సూపర్డెంట్కు ఇన్సాఫ్ జిల్లా కార్యదర్శి పి.షరీఫ్ వినతిపత్రం అంద చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ అవినీతిని నివారించడానికి మండల పరిధిలోని పంచాయతీ, గ్రామ సచివాలయ కార్యాలయాల్లో ప్రజలకు కనబడేవిధంగా సిటిజన్ చార్ట్ బోర్డులు, సమాచార హక్కు చట్టం 2005బోర్డులు, ఏసీబీ బోర్డులు ఏర్పాటుచేసి అవినీతి నిరోధక చట్టం మరియు సమాచార హక్కు చట్టం 2005గురించి ప్రజలకు అవగాహణ కల్పించాలని కోరారు. ఈ విశయంపైన సూపరెంటెంట్ స్పందించి వెంటనే బోర్డులు ఏర్పాటుచేసి చట్టాలపై అవగాహణ కార్యక్రమాలు చేస్తామని తెలిపినట్లు షరీఫ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీముల్లా పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు వ్యాపారస్థులకు తీవ్రనష్టం: టీడీపీ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: కార్పొరేట్ వ్యాపారస్థులు ప్రొద్దుటూరుకు రావడం వల్ల పట్టణంలోని వ్యాపారస్థులు నష్ట పోతున్నారని టీడీపీ నియోజికవర్గ ఇంచార్జ్ డా.జీవి ప్రవీణ్కుమార్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ప్రవీణ్రెడ్డి మాట్లాడుతూ ప్రొద్దుటూరులో వ్యాపారస్థులు ఎవరయిన అధికార పార్టీ బాస్ మాట వినని పక్షంలో జిల్లాకు చెందిన అధికార పార్టీ బాస్ అండదండలతో వ్యాపా రస్థులపై ఇన్కం ట్యాక్స్ మరియు ఐటీ దాడులు చేయిం చడం దారుణం అన్నారు. ప్రొద్దుటూరులో వ్యాపారస్థులను దెబ్బకొట్టడానికి కార్పొరేట్ వ్యాపారస్థులను ప్రొద్దుటూరులో ప్రోత్సహించడం సమంజసం కాదన్నారు. ప్రొద్దుటూరు వ్యాపారస్థులకు తేదేపా అండగా ఉంటుందని అన్నారు. రూ. 150కోట్లు ఆస్తి ఉన్న ఎమ్మెల్యే ఇంటిపై ఐటీ దాడులు ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు.

ఆర్యవైశ్యుల సంక్షేమమే లక్ష్యం

విశాలాంధ్ర – రాజంపేట: ఆర్యవైశ్యుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తానని నూతన అన్నమయ్య జిల్లా ఏపీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సనిసెట్టి నవీన్కుమార్ అన్నారు. గురువారం పట్టణ కేం ద్రంలోని కన్యకా పరమేశ్వరి ఆలయంలో అధ్యక్షులు గ్రాండే సత్యనారాయణ ఆధ్వర్యంలో నూతన అధ్యక్షుడిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రకాష్ రావు, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి వెంకటేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమణలు ముఖ్య అతిథులుగా పాల్గొని అన్నమయ్య జిల్లా నూతన అధ్యక్షుడిని ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన సని శెట్టి నవీన్ కుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య సంఘం తరపున నన్ను అధ్యక్షులుగా నియమించినందుకు రాష్ట్ర కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. అన్నమయ్య జిల్లాలోని 30 మండలాలలో ఉన్నటువంటి ఆర్యవైశ్యుల సంక్షేమానికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అంది స్తానని పేర్కొన్నారు. కార్యక్ర మంలో నరసింహారావు, రమేష్, శరత్కుమార్, పాల్గొన్నారు.

ఊరబావి స్థలాన్ని పరిరక్షించండి

విశాలాంధ్ర–యర్రగుంట్ల : ఎర్రగుంట్ల పురపాలిక పరిధిలోని ఊరబావి స్థలాన్ని పరిరక్షించి హిందు మతస్థుల వైధవ్య కార్యక్రమాలు నిర్వహించుకోనేలా చర్యలు తీసుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.వి.సుబ్బారెడ్డి జిల్లా కలెక్టర్ను కోరారు. ఈ మేరకు ఓ వినతిపత్రాన్ని గురువారం సమర్పించారు. సదరు స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం పేరిట పనులు కొనసాగుతున్నాయని ఆయన ఆ వినతి పత్రంలో తెలిపారు. అఖిలపక్ష కమిటీ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించిన మేరకు చర్యలకు ఉపక్రమించాలని ఆయన వినతి చేశారు.

కొన్నాళ్లు ఓపిక పట్టండి.. వచ్చేది టిడిపి ప్రభుత్వమే

అంగన్వాడీల సమస్యలు పరిష్కరిస్తాం: బీటెక్ రవి హామీ

విశాలాంధ్ర-పులివెందుల: కొన్నాళ్లు ఓపిక ఓపిక పడితే టిడిపి ప్రభుత్వమేనని, ఆ తర్వాత అన్ని రకాల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అంగన్వాడీలకు టిడిపి మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి హామీ ఇచ్చారు పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో సమ్మె చేపట్టిన అంగన్వాడీలకు గురువారం ఆయన మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ చెప్పేవన్నీ అబద్ధాలే అన్నారు. ఎన్నికలకు ముందు తమ పార్టీ అధికారంలోకి రాగానే తెలంగాణ రాష్ట్రంలోని అంగనవాడీలకంటే ఏపీలో వెయ్యి రూపాయలు అదనంగా చెల్లిస్తానని అప్పటి ప్రతిపక్ష నేత జగన్ అనేకమార్లు వాగ్దానం చేశారన్నారు. అధికారం చేపట్టిన తర్వాత అంగన్వాడి సమస్యలను విస్మరించడం దారుణమన్నారు. పైగా రూ.11 వేలు వేతనం తీసుకుంటున్నారంటూ వారికి సంక్షేమ పథకాలు కట్ చేయడం మరింత దారుణం అన్నారు. కూరగాయలు తదితర వాటిని సొంత డబ్బుతో అంగన్వాడీలు ఖర్చు చేశారన్నారు. పెండింగ్ బిల్లులు ఇంతవరకు జగన్ ప్రభుత్వం చెల్లించకపోవడం సిగ్గుచేటు అన్నారు. టిడిపి ప్రభుత్వ హ యాంలో రూ.10 వేలు ఇస్తున్న వేతనం కంటే ఈ నాలుగున్నర ఏళ్ల పాలనలో కేవలం వెయ్యి రూపాయలు మాత్రమే పెంచి చేతులు దులుపుకున్నారని ఎద్దేవా చేశారు. ఇలా చెప్పుకుంటూ పోతే కేవలం కల్లబొల్లి కబుర్లు చెప్పి, అబద్ధాల వాగ్దానాలు చేసి జగన్ అధికారం చేపట్టా రని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం అంగన్వాడీల సమస్యలను పరిష్కరించడంలో వైసీపీ ప్రభుత్వం విఫలమైందన్నారు. మూడు లేదా నాలుగు నెలలు ఓపిక పడితే ఆ తరువాత తెలుగుదేశం పార్టీ అధికారంలోకి కచ్చితంగా వస్తుందని. అంగన్వాడీల అన్ని సమస్యలకు పరిష్కారం అందిస్తామన్నారు. ప్రస్తుతం అంగన్వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలను తాము టిడిపి అధినేత చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఇప్పటికైనా జగన్ మోసపూరిత వాగ్దానాలను నమ్మవద్దని అంగన్వాడీలకు ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు బ్రాహ్మణపల్లె వెంకటరామిరెడ్డి, మహబూబ్బాషా తదితరులు పాల్గొన్నారు.

గ్యార్మీ ఉత్సవంలో ఎమ్మెల్యే సుధీర్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధిలోని కర్నుగుంటపల్లె గ్రామంలో గురువారం జరిగిన గ్యార్మీ ఉత్సవంలో స్థానిక ఎమ్మెల్యే డా.సుధీర్రెడ్డి పాల్గొని దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఆయన దర్గా విశిష్టతను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ ప్రతి ఏటా గ్యార్మీ ఉత్సవాలు జరగడం ఆనవాయితీగా వస్తోందని గుర్తుచేశారు. ఎమ్మెల్యేకు చదివింపుల చక్కెర ప్రసాదాన్ని నిర్వాహకులు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యేను ఉత్సవ కమిటీ సభ్యులు దుశ్శాలువలు, పూలమాలలతో సత్కరించారు.

ప్రొద్దుటూరు ఎస్ఐ హైమావతిపై దాడి తగదు

విశాలాంధ్ర–కడప రూరల్ : కడప జిల్లాలో ఇసుక మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏపీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం కడప జిల్లా ప్రధాన కార్యదర్శి ఉద్దే.మద్దిలేటి డిమాండ్ చేశారు. కడప నగరంలోని గురువారం స్థానిక హెచ్ మెన్ భవన్ ఏఐటీయూసీ ఆఫీస్లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మద్దిలేటి మాట్లాడుతూ ప్రొద్దుటూరు ఒకటో పట్టణ ఎస్.ఐ.హైమావతి పట్టణ సమీపంలోని పెన్నానదిలో ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణా జరుగుతున్నట్లు వచ్చిన సమాచారంతో అక్కడికి శుక్రవారం(ఈ నెల 8న) అర్ధరాత్రి సిబ్బందితో వెళ్లారు. విషయం తెలుసుకున్న ఇసు మాఫియా రమేశ్వరం బైపాస్ రోడ్డులో ఎస్సై హైమావతిపై రాళ్ల దాడికి పాల్పడ్డారు. దాడిలో ఆమె చరవాణి పగిలిపోవడమే కాకుండా కాలికి తీవ్ర గాయమైంది.అన్నారు. ఘటనపై ప్రొద్దుటూరు గ్రామీణ ఠాణాలో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసిన పోలీసులు నిందితులను ఇంతవరకు పట్టించుకోలేదన్నారు. ఘటన జరిగిన ప్రాంతంలో సీసీ కెమెరాలు సైతం ఉన్నాయి. పోలీసులు విచారణ చేపట్టాలన్నారు. ఉన్నత స్థాయిలో ఒత్తిడి ఉన్నా అధికార పార్టీ నాయకుల కీలక నేతల కారణంగా కేసు విచారణలో పురోగతి లేకుండాపోయింది అన్నారు. మహిళా ఎస్.ఐ.కు తగిలిన గాయాన్ని చిన్నదిగా చేసే ప్రయత్నం చేస్తున్నారు. చివరకు బాధితురాలైన ఆమెను విచారణ అధికారులు నిందించడం మొదలుపెట్టారు అన్నారు. పోలీసు అధికారిణి విషయంలోనే న్యాయం జరగడంలేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి అన్నారు. దాడి చేసిన వారి వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని లేనిపక్షంలో పోలీసులకు మద్దతుగా పెద్ద ఎత్తున ఆందోళన దిగుతామని వారు హెచ్చరించారు. సమావేశంలో లింగన్న, రామాంజనేయులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలి

విశాలాంధ్ర–వేంపల్లె: అంగన్వాడీల సమస్యలు పరిష్కరించలేని ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలని టిడిపి, ఏఐటీయూసీ, సిఐటియు, ఎస్ టి యు, సిపిఐ నాయకులు పేర్కొన్నారు. పులివెందుల నియోజకవర్గం వేంపల్లి లో అంగన్వాడీలు చేపట్టిన సార్వత్రిక సమ్మెకు వారు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ రాష్ట్రంలో దుర్మార్గమైన ప్రభుత్వం పరిపాలన చేస్తున్న దన్నారు. మూడు రోజుల నుండి న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని అంగన్వాడీ కార్యకర్తలు ధర్నా చేస్తున్న వారి సమస్యలపై చర్చలు జరపక పోవడం శోచనీయమన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు వేసిన తాళాలను పగుల గొట్టమని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడం సిగ్గుచేటని అన్నారు. సిఎం జగన్ రెడ్డి కళ్లు తెరిచి పాద యాత్రలో ఇచ్చిన హామీలను అమలు పరచాలని డిమాండ్ చేశారు. కార్యక్ర మంలో ఎస్టీయు నాయకులు సంఘ మేశ్వరరెడ్డి, నరసిం హారెడ్డి, రాజశేఖర్, టిడిపి నాయకులు, రామమునిరెడ్డి, నిమ్మకాయల మహమ్మద్ దర్బార్, డివి సుబ్బారెడ్డి, గోగుల మల్లికార్జున, బాలకృష్ణారెడ్డి, వేమ నారాయణ, మహబూబ్ షరీఫ్, ఈశ్వరయ్య, మహమ్మద్ ఇనాయతుల్లా, వెంకటయ్య, మడక శ్రీనివాసులు, రామాంజనేయరెడ్డి (చంటి) , గోగుల మారుతి, వెల్డింగ్ బాష, పోతిరెడ్డి శివ, సిపిఐ ఏరియా కార్యదర్శి బ్రహ్మంతో పాటు చక్రాయపేట మండల సిఐటియు కన్వీనర్ లలిత, సావిత్రి, లక్ష్మి, ఏఐటియుసి నాయకులు సరస్వతి, శైలజా, శాంత కుమారి. విజయలక్ష్మీనాయకులు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్రా ఆటలపోటీలు వాయిదా

విశాలాంధ్ర–లింగాల: ఆడుదాం ఆంధ్రా క్రీడాపోటీలు వాయిదా వేసినట్లు ఎంపీడీఓ సురేంద్రనాథ్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ డిసెంబరు 15 నుంచి ప్రారంభంకావా ల్సిన ఈ పోటీలు వాయిదా వేసినట్లు ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వచ్చాయన్నారు. డిసెంబరు 26వ తేదీ నుంచి ఆడుదాం ఆంధ్రా పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ విషయాన్ని క్రీడాకారులు గమనించాలని కోరారు.

17న జిల్లా స్థాయి క్రాస్కంట్రీ పోటీలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఈనెల 17వ తేదిన ఆదివారం ఉదయం ప్రొద్దుటూరులోని టీవీఆర్ హైస్కూల్లో బాషాఅథ్లెటిక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రాస్కంట్రీ పోటీలు నిర్వహిస్తున్నట్లు కార్యదర్శి వై.అహ్మద్ బాషా ఒక ప్రకటనలో తెలిపారు. పురుషులకు, మహిళలకు 10కి.మీ, 20 సంవత్సరాలలోపు బాలురకు 8కి.మీ, బాలికలకు 6కి.మీ, 18సంవత్సరాలలోపు బాలురకు 6కి.మీ, బాలికలకు 4కి.మీ, 16సంవత్సరాలలోపు బాలురకు 2కి.మీ, బాలికలకు 2కి.మీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాల్గొనదలచిన వారు ఆధార్కార్డు తమవెంట తీసుకువచ్చి నిర్వాహకులకు సమర్పించాలని తెలిపారు. ఇందులో ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంసాపత్రాలు అందించడం జరుగుతుందని అన్నారు. మరిన్ని వివరాలకై 99496 86586, 80198 80995 నంబర్లకు సంప్రదించాలన్నారు.

అంగన్వాడీలను మోసం చేసిన సీఎం

విశాలాంధ్ర–రాయచోటి రూరల్ : అంగన్వాడీలను ముఖ్యమంత్రి జగన్ మోసం చేశారని అంగన్వాడీ కార్యకర్తలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని మాజీ శాసనసభ్యులు రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఆర్ రమేష్ కుమార్ రెడ్డి గురువారం డిమాండ్ చేశారు. అంగన్వాడీ కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలంటూ రాష్ట్రవ్యాప్తంగా చేస్తున్న సమ్మెలో భాగంగా 3వ రోజైన గురువారము రాయచోటి పట్టణం, రాజుల కాలనీ లోని ఐసిడిఎస్ కార్యాలయంలో అంగన్వాడీ కార్యకర్తల యూనియన ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు బైఠాయించి నిరవధిక సమ్మె చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలకు కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో , తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాజుల ఖాదర్ భాషా, రాయచోటి పట్టణ అధ్యక్షుడు బోనముల ఖాదరవల్లి, రాయచోటి రూరల్ అధ్యక్షుడు మురికినాటి వెంకటసుబ్బారెడ్డి, రాజంపేట పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు సుబ్బయ్య నాయుడు , గన్నేన్ రాజు ,కార్యకర్తలు పాల్గొన్నారు.